


## ప్లాస్టిక్ రహిత మేడారం అందరి లక్ష్యం

జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్

సేవ్ మేడారం నినాదంతో పర్యావరణహిత వస్తువులకే ప్రాముఖ్యత ఇద్దాం

కొర్స.నరసింహమూర్తి ఆదివాసి నవనిర్మాణసేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 24, జనవరి 2026 16 పేజీలు


# మేడారం జాతరలో తాగునీటి సరఫరాకు.. 5500 నల్లాలు ఏర్పాటు





ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త : దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క జాతరకు హాజరయ్యే కోట్లాది మంది భక్తులకు సురక్షిత తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు మేడారం జాతర ప్రాంతం మొత్తంలో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోంది. ప్రధానంగా ఈ జాతరకు హాజరయ్యే భక్తులకు తాగునీటి సౌకర్యం, అన్ని టాయిలెట్ బ్లాక్స్ వద్ద నిరంతర నీటి సదుపాయం, అన్ని ప్రభుత్వ శాఖల వద్ద తాగునీటి సౌకర్యం, పెద్ద సంఖ్యలో టాయిలెట్ బ్లాకుల నిర్మాణం చేపట్టారు.గ్రామీణ నీటి సరఫరా విభాగం మిషన్ భగీరథ ఆధ్వర్యంలో దాదాపు 5500 తాత్కాలిక నల్లాలు ఏర్పాటు చేశారు.

పారిశుధ్య కార్యక్రమాలకు ప్రాధాన్యత

5700 టాయిలెట్లు నిర్మాణం

పారిశుధ్య నిర్వహణకి 5000 శానిటేషన్ సిబ్బంది



# మేడారం జాతరలో ప్రయాణికుల సేవలకు ఆర్టీసీ సన్నద్ధత

2 లో..

ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త : ఆదివాసి కుంభమేళాగా పేరుగాంచిన మేడారం వనదేవతల జన జాతరకి తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ తమ బస్సు సర్వీసులను నడుపుతున్నది. జనవరి 28 నుండి 31 వరకు జరగనున్న ఈ మహా జాతర జరగనున్నది. ఈ మహా జాతర ప్రారంభానికి గత రెండు వారాల ముందు నుండే టిజి ఆర్టిసి బస్సు సర్వీస్ నడుపుతున్నది. అంతేకాకుండా జనవరి 25 నుండి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడుపుటకు ప్రణాళిక సిద్ధం చేసింది.



2 లో..



2 లో..

# మంత్రి సీతక్క పర్యటనలో ఘర్షణ వాతావరణం..!

జనగామలో రాజకీయ సెగలు..!!

ఇరుపార్టీ నేతల మధ్య తోపులాటలు..

బూతుపురాణం

అదుపుచేయడంలో విఫలమైన పోలీసులు

అట్టుడికిన జనగామ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మంత్రి సీతక్క పర్యటన బూతుపురాణం... తోపులాటలు.. తీవ్ర ఉద్రిక్తతల మధ్యకొనసాగగా.. ఇరువర్గాలను చెదరగొట్టడంలో పూర్తిగా విఫలమైన పోలీసులు..... ఒకవైపు ప్రభుత్వ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో ప్రోటోకాల్ వివాదం రాజుకోగా, మరోవైపు మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం రాజకీయంగా వేడిపుట్టించింది... శుక్రవారం జనగామలోని పెంబర్తి క్రాస్ దగ్గర చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, సర్వాయి పాపన్నల

# ఆ ఒక్క ఇంటికే పదవులన్నీ..!



మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల వేళ మానుకోట కాంగ్రెస్ నాయకుల్లో అంతర్మధనం మొదలైంది. ఒక్క ఇంటికే అత్యున్నత పదువులు ఎలా ఇస్తారని లోలోపల పార్టీ నాయకులు విచారం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఈ ప్రభావం

-కాంగ్రెస్ నాయకుల్లో అంతర్మధనం

-మున్సిపల్ పోరులో ఓటమి భయంతో కాంగ్రెస్

-హడావిడిగా శంకుస్థాపనలు

-వార్డులకు దొరకని కాంగ్రెస్ అభ్యర్థులు..!

-వామపక్షాలతో పొత్తుల కోసం సమాయత్తం

## మేడారం జాతరలో తాగునీటి సరఫరాకు 5500 నల్లాల ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి..)

వీటిలో, 517 బ్యాటరీ ఆఫ్ టాప్స్, 47 సిస్టర్న్స్, 312 సిస్టర్న్ టాప్స్ , 10 చలివేంద్రాలున్నాయి. 2024 జాతరలో 5222 నల్లాలు మాత్రమే ఏర్పాటు చేయగా ఈసారి జాతరకు 5500 నల్లాలు ఏర్పాటుచేయడం జరిగింది. ఈజాతరకు గాను 13.70 కోట్ల వ్యయంతో గ్రామీణ నీటి సరఫరా విభాగం మిషన్ భగీరథ శాఖ ద్వారా 57 పనులను చేపట్టడం జరిగింది. గతంలో ఉన్న సదుపాయాలకు అదనంగా, ఒక అధికుల సామర్థ్యం కలిగిన బోర్ వెల్, రెండు బోరువెల్ పం ప్స్, ఐదు కొత్త సిస్టర్న్, ఒక కొత్త ఓ.ఎచ్.ఎస్.ఆర్, 26 టాయిలెట్ బ్లాక్స్, ఒక క్యూ లైన్ నిర్మాణం, మరో 9 ఇతర పనులను చేపట్టి పూర్తి చేశారు. మేడారం ప్రధాన ఆలయం పరిసరాలు, జాతీయ రహదారి, పార్కింగ్ ప్రాంతాలు, వివిధ గ్రామాల నుండి వచ్చే దారులు, చెరువుల సమీపంలో ఈ తాగునీటి సౌకర్యంతోపాటు టాయిలెట్ లను ఏర్పాటు చేసారు.

**భక్తుల సౌకర్యార్థం 5700 టాయిలెట్ల ఏర్పాటు**

మేడారానికి వచ్చే లక్షలాది భక్తుల సౌకర్యార్థం మేడారం తోపాటు చుట్టూ పక్కల ప్రాంతాల్లో దాదాపు 5700 టాయిలెట్లను తాత్కాలికంగా నిర్మించారు. మొత్తం 285 టాయిలెట్ బ్లాకులుగా ఏర్పాటు చేసి వీటిని పరిశుభ్రంగా నిర్వహించేందుకు 255 సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. మేడారంలో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు 5000 శానిటేషన్ సిబ్బంది. ఈనెల 28 నుండి 31 తేదీ వరకు జరిగే మేడారం జాతరకు దాదాపు కోటిన్నర మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఇంతటి భక్త జన సమూహానికి ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అధిక సంఖ్యలో 5000 మంది పారిశుధ్య సిబ్బందిని ప్రత్యేకంగా నియమించింది. రోజుకు మూడు షిఫ్టులుగా పనిచేసే ఈ పారిశుధ్య సిబ్బంది, జాతర మొత్తం ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు వ్యర్థాలు, చెత్తను ఏరివేస్తారు. పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు, జాతర మొత్తాన్ని 25 సెక్టారులుగా విభజించి 526 పర్యవేక్షక అధికారులను నియమించారు. సేకరించిన వ్యర్థాలు, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడానికి, 100 ట్రాక్టర్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా, దుమ్ము, ధూళి లేవకుండా రహదారులపై నీటిని స్ప్రే చేయడానికి 150 వాటర్ ట్యాంకర్లను కూడా ఉపయోగిస్తున్నారు. వీటితోపాటు పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణలో, వరంగల్ నగర పాలక సంస్థ, ఇతర మున్సిపాలిటీలనుండి 40 స్వచ్ఛ ఆటోలను, 16 డోజర్లు, 13 మొబైల్ టాయిలెట్స్, 18 స్వీపింగ్ యంత్రాలు, 12 జె.సి.బి లను కూడా ప్రత్యేకంగా ఉపయోగిస్తున్నారు.

## మేడారం జాతరలో ప్రయాణికుల సేవలకు ఆర్టీసీ సన్నద్ధత

(మొదటి పేజీ తరువాయి..)

2024 జాతరలో సంస్థ 3,491 బస్సులు నడిపి 16.82 లక్షల మంది ప్రయాణికులను రవాణా చేసింది. మహాలక్ష్మి పథకం అమలుతో మహిళా ప్రయాణికుల సంఖ్య ఈ మేడారం జాతర సందర్భంగా పెరిగింది. ఈ జాతరలో దాదాపు 20 లక్షల మంది యాత్రికులు ప్రయాణించే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, మేడారం జాతరలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేయబడుతుంది. సంస్థ మొత్తం 4,000 బస్సులను వినియోగిస్తుంది. ఈ బస్సులు అన్ని జిల్లాలు, హైదరాబాద్ నగరం నుండి సమీకరించబడినవి. వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం హైదరాబాద్ సిటీ నుండి మొత్తం 51 ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్లచే ప్రత్యేక బస్సుల సౌకర్యం ఉంది. మేడారం నుండి భక్తులను రవాణా చేయడానికి మేడారంలో 50 ఎకరాల భూమిలో తాత్కాలిక బస్ స్టేషన్ ఏర్పాటు చేయబడింది. భక్తులు తమ గమ్యస్థానాల ప్రకారం సులభంగా బస్సుల్లో ఎక్కేందుకు, మొత్తం 9 కి.మీ పొడవు కలిగిన 50 క్యూలైన్లు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ క్యూలైన్లలో ఒకేసారి సుమారు 20,000 మంది ప్రయాణికులను నిలుపుకునే విధంగా ఏర్పాట్లు చేయబడ్డాయి. ఈ క్యూ లైన్ లలో ఆరు సెక్యూరిటీ లైన్లను ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితులలో ఉపయోగించుకునే ఏర్పాటు చేయబడినది. తాత్కాలిక బస్ స్టేషన్‌లో ప్రయాణికుల వేచి ఉండే ప్రాంతం, సిబ్బంది విశ్రాంతి గదులు, నిర్వహణ కార్యకలాపాలు మొదలైన వాటి కోసం 1.10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయబడ్డాయి. మేడారం, కామారం ప్రాంతాలలో సుమారు 1,000 బస్సుల పార్కింగ్‌కు వీలుగా 25.76 ఎకరాల విస్తీర్ణంలో మొత్తం పార్కింగ్ ప్రాంతం అభివృద్ధి చేయబడింది. బస్సుల చిన్నపాటి నిర్వహణ సమస్యలు, మార్గ మధ్యంలో బస్సులు నిలిచిపోయిన సందర్భా లలో అవసరమైన చర్యలు తీసుకు నేందుకు 11 గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు, 2 క్రేన్లు 1 ట్రాక్టర్ అందుబాటులో ఉంచారు. ప్రత్యేక బస్సులను నడిపే కేంద్రాల నుండి మేడారం జాతర ప్రాంతం వరకు ఉన్న ప్రయాణ మార్గాలను 11 జోన్లుగా విభజించి 15 జీపులు, 8 మోటర్ సైకిల్ లను ప్రత్యేకమైన పెట్రోలింగ్ వ్యవస్థను ఆఫీసర్ల పర్యవేక్షణలో బస్సులు మార్గమధ్యంలో ఆగకుండా ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. మార్గమధ్యంలో ఉన్న 7 ప్రైవేట్ పెట్రోల్ బంకుల వద్ద బస్సులకు డీజిల్ టాప్ అప్ చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేయబడ్డాయి. మేడారం తాత్కాలిక బస్ స్టేషన్‌లో, 51 ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్ల వద్ద ట్రాఫిక్‌ను సమీపంలో పర్యవేక్షించేందుకు, మొత్తం 10,000 మంది వారం రోజులు పని చేయనున్నారు. ప్రత్యేక బస్సులను నడిపే కేంద్రాల నుండి మేడారం జాతర ప్రాంతం వరకు ఉన్న ప్రయాణ మార్గాలను 11జోన్లుగా విభజించి 15 జీపులు, 8 మోటార్ సైకిల్ లను ప్రత్యేకమైన పెట్రోలింగ్ వ్యవస్థను ఆఫీసర్ల పర్యవేక్షణలో బస్సులు మార్గమధ్యంలో ఆగకుండా ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోబడినవి. హనుమకొండ నుండి తాడ్వాయి వరకు మార్గంలో ఉన్న సన్నని కల్వర్టులు, ట్యాంక్ బండ్‌లు మరియు గుండ్ల వాగు, జలగలాంచ వాగు వంటి కీలక ప్రాంతాల్లో బస్సులకు మార్గనిర్దేశం చేయడానికి గార్డులను ఏర్పాటు చేయబడతారు. మేడారం తాత్కాలిక బస్ స్టేషన్‌లో ట్రాఫిక్ ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షించేందుకు మేడారం లో ఒక కమెండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయబడింది. తాత్కాలిక బస్ స్టేషన్‌లో 76 క్లోజ్డ్ సర్క్యూట్ కెమెరాలు (సిసిటివి) సంస్థాపన చేయబడ్డాయి, ఇవి కమెండ్ కంట్రోల్ సెంటర్‌కి లింక్ చేయబడ్డాయి. తాత్కాలిక బస్ స్టేషన్‌లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్లు ఏర్పాటు చేయబడ్డాయి. పూర్తిగా సన్నద్ధమైన అంబు లెన్సులు, వైద్యులు, మందులతో కూడిన వైద్య శిబిరం కూడా ఏర్పాటు చేయబడుతోంది. సిబ్బందికి స్టాఫ్ క్యాంటీన్ ఏర్పరిచి భోజన సదు పాయం కల్పించబడినది. హనుమకొండ నుండి మేడారం వరకు బస్సుల సజావుగా రాకపోకలు జరగడానికి ములుగు, వరంగల్ హనుమకొండ జిల్లాల పోలీసులు జిల్లా పరిపాలనలతో సమన్వయ సమావేశాలు నిర్వహించబడ్డాయి క్లర్కులు, డ్రైవర్లు, కండక్టర్లు, విధులు నిర్వర్తించేందుకు గుర్తించబడిన అన్ని సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ప్రైవేటు వాహనాలలో ప్రయాణించడం వలన దూరంగా పార్కింగ్ చేయడం, అసౌకర్యం కలుగుతుంది కావున భక్తులందరూ అమ్మవార్ల గద్దెలకు దగ్గరగా చేరవేసే ఆర్టీసీ బస్సులలో సుఖవంతంగా సురక్షితంగా ప్రయాణించి తిరిగి వారి గమ్యస్థానాలకు భద్రంగా చేరుకోవాలని ప్రయాణికులను కోరారు.

## ఆ ఒక్క ఇంటికే పదవులన్నీ..!

(మొదటి పేజీ తరువాయి..)

పదనుందని సొంతపార్టీ నాయకులే చర్చించుకుంటున్నట్లు సమాచారం. రిజర్వేషన్ ఖరారు కావడంతో మహబూబాబాద్ మున్సిపాలిటిలో కొన్ని వార్డులకు కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు దొరకకపోవడంతో వామపక్ష పార్టీలతో పొత్తుకు సమాయత్తం అవుతున్నట్లు సమాచారం. ఓటమి భయంతోనే హడావిడిగా అభివృద్ధి కార్యక్రమాల పేరుతో పలు వార్డుల్లో శంకుస్థాపనలు చేస్తున్నారని వార్డు ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

**మహబూబాబాద్ మున్సిపాలిటి చైర్మన్ పీఠం బిఆర్ఎస్‌కు దక్కనుందా..!**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వార్డులకు అభ్యర్థులు లేనందున ఈ అంశం బిఆర్ఎస్ పార్టీకి కలిసొచ్చే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ పట్టణంలో అభివృద్ధి చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ వస్తుందని ప్రజలు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధి మున్సిపల్ సమస్యలను గాలికొదిలేసి సొంత ప్రయోజనాల కోసం ఆరాట పడుతున్నారని సొంతపార్టీ నాయకులే విమర్శిస్తున్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మహబూబాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాజయం తప్పదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంలో బిఆర్ఎస్ నేతలు కూడా మానుకోట మున్సిపాలిటి చైర్మన్ పీఠం ను కైవసం చేసుకోవడానికి బిఆర్ఎస్‌లో వర్గాలుగా ఉన్న నాయకులు ఏకతాటిపైకి వచ్చి గెలుపుదిశగా మార్గం సుగమం చేసుకుంటున్నారు.

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామిలు ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో ప్రజలకు అందలేదని అధికారం రాక ముందు ఒకలా వచ్చాకా మరోలా మాట మార్చారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరుగ్యారెంటీల హామి కార్డులు ఇచ్చి వాటిని అమలుచేయకపోవడంతో నేడు కాంగ్రెస్ నాయకులు ముఖం చాటేస్తున్నారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టడంతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామిలో భాగంగా రైతులకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చే దానికంటే రెండింతలు ఎక్కువ ఇస్తామని మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని నేడు అధికారంలోకి రాగానే రైతులకు ముఖం చాటేస్తుంది. ఇది గ్రామాల్లో రైతులు కాంగ్రెస్ పార్టీపై భారీస్థాయిలో వ్యతిరేకత చూపిస్తున్నారు. గడిచిన పంచాయతీ ఎన్నికల్లో జిల్లా పరిధిలో నియోజకవర్గం సర్పంచ్ ఎన్నికల్లో భారీస్థాయిలో ఓటమిని చవిచూసింది.

ప్రస్తుతం యాసంగి పంటసాగుకు రైతు భరోసా ఇస్తామని నేటి వరకు కూడా వేయకపోవడంతో రైతులు తాము అప్పులు తెచ్చి పంటసాగు చేయాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధిక వడ్డీలకు తెచ్చి పెట్టుబడి పెట్టి అప్పులు కట్టలేక రైతులకు ఆత్మహత్యలే శరణ్యం అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని రైతులు మండిపడుతున్నారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి కష్టాలు లేవని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మళ్లీ రైతులు పాత కష్టాలే చవిచూడాల్సి వస్తుందని అప్పులు తెచ్చి పంట సాగుచేస్తే పంట చేతికొచ్చే సమయానికి ఒక్క బస్తా యూరియా కూడా దొరకక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని గతంలో ఎన్నడు లేని విధంగా ఈ ప్రభుత్వంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రైతులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

## మంత్రి సీతక్క పర్యటనలో ఘర్షణ వాతావరణం..!

(మొదటి పేజీ తరువాయి..)

విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క ) హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ నాయకులను కొబ్బరికాయ కొట్టేందుకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆహ్వానించడపట్ల బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమం కాదంటూ కాంగ్రెస్ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ముందుగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్‌రెడ్డి అడ్డుకోవడంతోపాటు ఇరువర్గాలమధ్య బూతుపురాణాలతో వాగ్వాదం తీవ్రస్థాయికి చేరింది. ఈసందర్భంగా ఇరుపార్టీలకు చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు పోటాపోటీగా



నినాదాలతో హోరెత్తించడంతోపాటు వారిమధ్య తీవ్ర తోపులాటకు దారితీసింది. ఈసందర్భంగా కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే పల్లా గో బ్యాక్ అంటూ నినాదాలు చేయడంతో పోలీసులు శాంతిభద్రత లను అదుపులోకి తెచ్చే ప్రయత్నంచేసినప్పటికీ ఇరువర్గాల మధ్య నెట్టుకోవడాలు, ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈసంఘటనలో రోప్‌పార్టీతోపాటు పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టేందుకు చేసినా కూడా వారి





ప్రయత్నాలు మాత్రం విఫలమయ్యాయి. అభివృద్ధి పనులకు సంబంధించి పట్టణంలోని చౌరస్తాలో యోగ ఆసనాల కార్యక్రమంతోపాటు, నెహ్రూపార్కు వద్ద పట్టణ అభివృద్ధి కార్యక్రమం, బతుకమ్మ కుంటలో అభివృద్ధి కార్యక్రమం, ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ పునః నిర్మాణంకోసం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రారంభించిన కార్యక్రమాలో ప్రతీ కార్యక్రమంలోను పల్లా వర్సెస్ కొమ్మూరి వర్గంపై ఇరుపార్టీలకు చెందిన వారు ఒకరినొకరు నినాదాలు చేస్తూ వాగ్వాదానికి పాల్పడి ముందుకు దూసుకురావడంతో పోలీసులు వారిని అదుపుచేసే ప్రయత్నంలో విఫలమయ్యారు. కాగా, జిల్లా కేంద్రంలో గందరగోళ పరిస్థితుల మధ్యే మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆధ్వ ర్యంలో పలుఅభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టా రు. జనగామ చౌరస్తాలో యోగాసెంటర్, నెహ్రూ పార్క్ అభివృద్ధి పనులు, బతుకమ్మకుంట సుంద రీకరణ, నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రారం భోత్సవంతో పాటు ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ పునః నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు లాకావత్ ధన్వంతి, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పర్యటన ముగింపులో మంత్రి ఉపోదయా కన్వెన్షన్‌లో పార్టీ శ్రేణులతో ప్రత్యేకంగా సమావేశమై, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు.

# యాసంగి పంటకు సాగునీరు అందించండి



**నల్లబెల్లి, జనవరి 23, ప్రభాతవార్త**

రాబోయే ఈ యాసంగి పంటకు చివరి ఆయకట్టవరకు సాగునీరు అందించాలని కోరుతూ సంబంధిత శాఖ డిఈ కి కన్నరావుపేట సర్పంచ్ పల్నాటి మూర్తి ఆధ్వర్యంలో రైతులు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తో పాటు రైతులు మాట్లాడుతూ ఎస్సార్ ఎస్పీ డిబిఎం 38 కెనాల్ ద్వారా యాసంగి పంటకు గతంలో సాగునీరు అందించిన విధంగా మరో మూడు విడతలు సాగునీటిని అందించి చివరి ఆయకట్ట వరకు ఉన్న పంటలను కాపాడాలని సంబంధిత శాఖ అధికారులతో పాటు ప్రభుత్వాన్ని కోరినట్లు వారు పేర్కొన్నారు. స్పందించిన అధికారులు రైతులు తమ వ్యవసాయ సాగు కోసం యాసంగి పంటలకు అనుగుణంగా ఎస్సారెస్పీ తెనాలి నీటిని అందించాలని కోరడంతో స్పందించిన సంబంధిత అధికారులు చివరి ఆయకట్టవరకు పంట పూర్తయ్యేవరకు సాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కన్నారావుపేట రైతులతో పాటు పరిసరాల గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెరటి కోళ్ల పెంపకం ఆర్థిక స్వాలంబనకు సోపానం

**నల్లబెల్లి, జనవరి 23, ప్రభాతవార్త**

ప్రభుత్వం అందించే ఆర్థిక సహకారంతో పెరటి కోళ్ల పెంపకం ఆర్థిక సాలంబనకు సోపానమని లెంకాలపల్లి గ్రామ సర్పంచ్ కస్తూరి విజయలక్ష్మి రవీందర్ పేర్కొన్నారు. శుక్రవారం లెంకాలపల్లి గ్రామంలో మదర్ తెరిసా మహిళా సమాఖ్య సిబ్బంది మహిళలకు పెరటి కోళ్ల పెంపకం పై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజంలోని సమానత్వం కలుగుతుందని ఆమె పేర్కొన్నారు.



మహిళా సంఘాలకు ఇచ్చే ఆర్థిక వనరులతో పెరటి కోళ్ల పెంపకం ఏర్పాటు చేసుకున్నట్లయితే ఆర్థిక స్వాలంబన దశగా మహిళలు ముందుకు సాగవచ్చు అన్నారు. అనంతరం వెలుగునీడలు తోపాటు సాయి పల్లవి గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ కొలిపాక రఘుపతి వార్డు సభ్యులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివో ఏ రవికుమార్. సుల్తానా. సిసి యాకూబ్. గ్రామయ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొని సంగం అప్పులు బ్యాంకు లింకేజీ శ్రీనిధి బకాయిలు లేకుండా చూడాలని సంఘ సభ్యులను కోరారు. అన్ని సంఘాల పుస్తక నిర్వహణ సక్రమంగా ఉన్నట్లయితే ఎలాంటి అనుమానాలు రాకుండా ఉంటాయని వారు తెలిపారు. గ్రామస్తులు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్‌ను కలిసిన కాంగ్రెస్ సర్పంచ్‌లు



**బచ్చన్నపేట, జనవరి 23 ప్రభాతవార్త :**

తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన ఇంద్రవెల్లి హుస్సేన్ మండలం కాంగ్రెస్‌పార్టీ సర్పంచ్ కలిశారు. బచ్చన్నపేట మండల కాంగ్రెస్ సర్పంచులు ఇజ్జగిరి రాములు, అల్వాల నర్సింగరావు, కామిడి స్వప్న శ్రీనివాస్, సిద్ది నర్సమ్మ, మల్లయ్య మండల కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ బండకింది హరిబాబుగౌడ్, మాజీ ఎంపిటిసి ఎండి. మసూద్‌లతో కలిసి సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మండల నాయకులు బాలకిషన్‌గౌడ్, వంచ వెంకట్‌రెడ్డి, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, ఇప్ప శ్రీధర్‌రెడ్డి, జ్యోతి భాస్కర్, దాత్రపు నరేష్, గార్లపాటి మైపాల్ రెడ్డి, కన్రాజ్ కొండయ్య, జంగిలి సామి, జంగిటి కృష్ణ, చొక్కా నరసింహులు, మొద్దు భాస్కర్, ఇజ్జగిరి నరేష్, ప్రవీణ్, పెరమళ్ళ కృష్ణయ్య పాల్గొన్నారు.

## కళాశాల పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలి.

**చిట్యాల, జనవరి 23 ప్రభాతవార్త;**

కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని వారు సాధించిన ఉద్యోగాలను పొందాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ బి శ్రీదేవి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం కమిషనర్ కృష్ణా ఆదిత్య ఆదేశాల మేరకు మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపల్ శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీదేవి బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ప్రభుత్వం అందించిన నిధులు, వసతులు, విద్యావ్యవస్థలో వచ్చిన మార్పుల గురించి సవివరముగా వివరించారు. ఫిబ్రవరిలో ప్రారంభమయ్యే వార్షిక పరీక్షలకు విద్యార్థులను వారి తల్లిదండ్రులు సన్నద్ధం చేయుట గూర్చి ప్రిన్సిపాల్ శ్రీదేవి వివరించిన తీరు ఆధ్యాంతం ఆకట్టుకుంది. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలలో విద్యా బోధన అందుతుందని స్పష్టం చేశారు. పట్టుదల క్రమశిక్షణతో చదివిన పూర్వ విద్యార్థులు అనేక రంగాలలో ఉద్యోగాలు సాధించారని గుర్తు చేశారు. వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి, ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. ఇంటర్మీడియట్ స్థాయిని పెంచి అత్యధిక నిధులు కేటాయించిన కమిషనర్ కృష్ణా ఆదిత్య కు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కళాశాలలో చదివి ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులను ప్రిన్సిపల్ శ్రీదేవి శాలువాలతో ఘనంగా సన్మానించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. సమావేశంలో పేరెంట్స్, కళాశాల లెక్చరర్స్, నాన్ టీచింగ్ స్టాఫ్, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తహసిల్దారుపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

**రేగొండ జనవరి 23 ప్రభాతవార్త :**

తప్పుడు కుల ధ్రువీకరణ పత్రం జారీ చేసిన తహసిల్దార్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని, తప్పుడు కుల ధ్రువీకరణ పత్రంతో సర్పంచిగా ఎన్నికైన మోనికపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మైస రమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తాసిల్దార్ శ్వేతారావు, సర్పంచ్ వారణాసి మోనికపై ఫిర్యాదు చేశారు.ప్రెస్ నోట్ విడుదల చేశారు. తప్పుడు కుల ధ్రువీకరణ పత్రం జారీ చేసిన తాసిల్దార్, రెవెన్యూ సిబ్బందిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని, ఉద్దేశపూర్వకంగా తప్పుడు కుల ధ్రువీకరణ పత్రం పొంది ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి ప్రభుత్వాన్ని ప్రజలను మోసం చేసిన వాన రాసి మోనికపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు మైస రమేష్ మాదిగ డిమాండ్ చేశారు. బీసీ ఉప కులం తమ్మాల కు చెందిన వ్యక్తిగా రేగొండ పంచాయతీ సర్పంచ్ ఎస్సీ మహిళా రిజర్వు కావడంతో దురుద్దేశంతో ఉద్దేశపూర్వకంగా ఎస్సి ఉపకులమైన గోసంగి సర్టిఫికెట్ తీసుకొని, తప్పుడు కుల ధ్రువీకరణ పొంది, సర్పంచిగా గెలుపొందిన మోనికపై కేసు నమోదు చేయాలని వారు పేర్కొన్నారు. మోనిక తండ్రి పురుషోత్తమ రవి పాఠశాల రికార్డుల్లో బీసీ ఉపకులమైన తమ్మాలకు చెందిన వారిగా నమోదయి ఉందని వారు పేర్కొన్నారు. రేగొండ రెవెన్యూ అధికారులు డబ్బులకు ఆశపడి మోనికకు గోసంగి కులం సర్టిఫికెట్ జారీ చేశారని వారు ఆరోపించారు. కాటారం మండలానికి చెందిన గుండ్రాతి పల్లె తోటపల్లి సావిత్రి గాండ్ల రెడ్డి కులానికి సంబంధించిన ఓసి వ్యక్తి అయినప్పటికీ, బీసీ కుల సర్టిఫికెట్ ఎలా ఇచ్చారని వారు ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగానే దళితులకు అన్యాయం చేసే విధంగా డబ్బులు తీసుకొని బీసీలకు ఎస్సీ సర్టిఫికెట్, ఓసీలకు బీసీ సర్టిఫికెట్ జారీ చేస్తున్న తాసిల్దారుపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయమై తాసిల్దార్ శ్వేతారావు పై, సర్పంచ్ మోనికపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్సై రాజేష్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వారి వెంట కుల పెద్దమనిషి గజ్జల పైడయ్య, మాదిగ జాగృతి సంఘం గౌరవ అధ్యక్షులు కోలేపాక బిక్షపతి, రేగొండ మాదిగ జాగృతి సంఘం గౌరవ అధ్యక్షులు గడ్డం సుధాకర్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మైస సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ.

చిట్యాల, జనవరి 23 ప్రభాతవార్త ;



తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ క్యాలెండర్ ను సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెంట్ డాక్టర్ అల్లాడి శ్రీకాంత్ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ క్రాంతి ,స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కట్కూరి నరేందర్, జాయింట్ సెక్రెటరీ అంకం కిషోర్, నర్సింగ్ గ్రేడ్ 2 ఆఫీసర్ దేవిక , హెడ్ నర్స్ విజయకుమారి , బిట్ల రమణ, సాదా స్వామి, చంద్రశేఖర్,బిక్షపతి, కుమార్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




## అసోసియేటెడ్ ప్రొఫెసర్ గా డాక్టర్ రాజు

**నల్లబెల్లి, జనవరి 23, ప్రభాతవా**



ఉన్నత విద్యాశాఖ అసోసియేటెడ్ ప్రొఫెసర్ గా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం చిన్నతండ గ్రామానికి చెందిన డాక్టర్ గుగులోతు రాజులకు పదోన్నతి కల్పించారు. చిన్ననాటి నుండి కష్టపడి ఇష్టంగా చదువుకుని పింగిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విభాగంలో అధ్యాపకుడిగా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ రాజు అకాడమీకు ప్రతిభ బోధనా నైపుణ్యం పరిశోధనా రంగాలలో జాతీయ తోపాటు అంతర్జాతీయ స్థాయి సదస్సులో పాల్గొనడం ఈ నేపథ్యంలో విద్యార్థుల పట్ల చూపించిన నిబద్ధతను గుర్తించి సంబంధిత శాఖ హైదరాబాదు వారు అసోసియేటెడ్ ప్రొఫెసర్ గా పదోన్నతి కల్పించారు. ఇంతటి ఘనత సాధించి పదోన్నతి పొందిన డాక్టర్ రాజును రుద్రగూడెం గ్రామ ప్రజలు అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి విద్యార్థులకు మరింత సేవలు అందించాలని గ్రామస్తులు ఆకాంక్షించారు అనంతరం రాజు మాట్లాడుతూ.. తన విద్యా నైపుణ్యాన్ని గుర్తించి అసోసియేటెడ్ ప్రొఫెసర్గా పదోన్నతి కల్పించిన ఉన్నతాధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## చేతిపంపు సీజ్

**నల్లబెల్లి, జనవరి 23, ప్రభాతవా**



శీతల భవాని భక్తుల సౌకర్యార్థం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోరును కొంతమంది సొంతానికి వాడుకోవడానికి గమనించిన పంచాయితీ కార్యదర్శి సీజ్ చేసిన సంఘటన మండలంలోని రామతీర్థం కన్నరావుపేట గ్రామాల మధ్య చోటుచేసుకుంది. స్థానిక పంచాయతీ కార్యదర్శి అఖిల కథనం ప్రకారం మండలంలోని రామతీర్థం కన్నరావుపేట గ్రామాల మధ్య ఉన్నటువంటి ప్రధాన రహదారికి సమీపంలో ఉన్న చేతిపంపు శీత్లా భవాని దర్శనానికి వచ్చే భక్తుల కోసం ప్రభుత్వం చేతి పంపు ఏర్పాటు చేసింది. నీ పద్యంలో కొంతమంది ఈ చేతిపంపు హ్యాండిల్ తొలగించి తమ వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించడంతో ఇది గమనించిన పంచాయతీ కార్యదర్శి అఖిల ఈ చేతిపంపును సీజ్ చేసినట్లు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం ఇవ్వాలి




**నర్సంపేట, జనవరి 23, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలని పట్టణ మహిళా అధ్యక్షురాలు వాసం కరుణ అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిరసన తెలిపిన మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇస్తా అన్న హామీలను నెరవేర్చలేదు వంద రోజులలోనే 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేస్తామని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ పెళ్లి చేసుకున్న ప్రతి మహిళకు కళ్యాణ లక్ష్మి పథకం కింద కెసిఆర్ గారి ప్రభుత్వం ఇస్తున్న లక్ష 16 తో పాటుతో పాటు తులం బంగారం ఇస్తా మన్నారురు ఇప్పటివరకు ఒక్క మహిళకు కూడా ఇవ్వలేద న్నారు. ఎన్నికలకు ముందు ప్రతి మహిళకు ప్రతినెల 2500 అకౌంట్ లో వేస్తామని హామీ ఇచ్చారు రెండు సంవత్సరాలు పూర్తి అయిన ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిటీ బాధ్యులు నాయిని సునీత, చింతం విజయరాణి, బొచ్చు సరళ వడ్లుకొండ స్వరూపా ఆధ్వర్యంలో పాల్గొన్న మహిళ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## గ్రంధాలయ ఛైర్మన్‌ను కలిసిన మద్దులపల్లి సర్పంచ్ సరిత

మహదేవపూర్, జనవరి 23, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ కోట రాజబాబుని మహదేవపూర్ మండలం మద్దులపల్లి సర్పంచ్ ఎల్పుల సరిత శుక్రవారం మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ రాజబాబు నూతనంగా మద్దులపల్లి సర్పంచ్‌గా ఎన్నికైన ఎల్పుల సరితను ఘనంగా సన్మానింపజేశారు. ఈ భేటీలో గ్రామంలోని గ్రంధాలయ సౌకర్యాల మెరుగుదల, యువతకు ఉపయోగపడేలా పుస్తకాల లభ్యత, రీడింగ్ రూమ్స్ ఏర్పాటు వంటి అంశాలపై ప్రాథమికంగా చర్చించినట్లు తెలిపారు. జిల్లా గ్రంధాలయాల అభివృద్ధికి రాజబాబు చేస్తున్న కృషిని ఈసందర్భంగా వారు అభినిందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వారితో పాటు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాళేశ్వర-ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా జడ్జీలు

### -ఘనంగా స్వాగతం పలికిన ఆలయ అర్చకులు

మహదేవపూర్, జనవరి 23, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్జి సిహెచ్.రమేష్ బాబు, ములుగు జిల్లా జడ్జి సూర్య చంద్రకళ, సీనియర్ సివిల్ జడ్జి కన్యలాల్ వారిని ముందుగా అర్చక స్వాములు మర్యాదపూర్వక స్వాగతం పలికి స్వామివారికి అభిషేకం, అమ్మవారి ఆలయంలో దర్శనం అనంతరం అర్చక స్వాములు స్వామివారి శేష వస్త్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కాళేశ్వరంలో వసంత పంచమి వేడుకలు

మహదేవపూర్, జనవరి 23, ప్రభాతవార్త



శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవాలయంలో వసంత పంచమి సందర్భంగా శ్రీ మహా సరస్వతి అమ్మవారి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించి చిన్నారులకు పలక, బలపములు పంపిణీ చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.మహేష్, కాళేశ్వరం గ్రామస్తులు, భక్తులు, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ విద్యుత్ అమర్చిన వ్యక్తి మృతికి కారణమైన వ్యక్తికి జైలు శిక్ష

మల్హర్‌రావు, జనవరి 23, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన అంగజాల దేవయ్య అనే వ్యక్తి తన పొలం చుట్టూ బైండింగ్ వైర్ తో అక్రమ విద్యుత్ కలెక్షన్ ఇవ్వడం వలన ఒక వ్యక్తి మరణానికి కారకుడైన వ్యక్తికి మూడు సంవత్సరాల ఆరు నెలలు కారాగార శిక్ష లేదా ఒక లక్ష పదివేల రూపాయలు జరిమానా విదిస్తూ భూపాలపల్లి జిల్లా ప్రదాన న్యాయమూర్తి సిహెచ్. రమేష్ బాబు తీర్పు వెల్లడించారు. అంగజాల దేవయ్య తన పొలంలో తేది 29.10.2017 రోజున అమర్చిన విద్యుత్ తీగలకు అదే గ్రామస్తుడైన బుర్ర సదయ్య అను వ్యక్తి అట్టి విద్యుత్ వైర్ కాలికి తగిలి విద్యుత్ షాక్ వలన అక్కడికక్కడే చనిపోయాడని తెలిపారు. ఇట్టి సంఘటనపై మృతుడు సదయ్య భార్య బుర్ర పద్మ ఇచ్చిన పిర్యాదు మేరకు అప్పటి కొయ్యూరు ఎస్ హెచ్ ఓ బి. స్వామి కేసు నమోదు చేయగా అప్పటి కాటారం సిఐ సిహెచ్.శంకర్ రెడ్డి నిందితున్ని అరెస్ట్ చేసి సరిమైన సాక్షాదారాలలో కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలా చేసినట్లు తెలిపారు. ఇట్టి కేసులో విచారణ సమయములో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ వాదనలు వినిపించగా ప్రస్తుత కాటారం సిఐ నాగార్జునరావు, ప్రస్తుత కొయ్యూరు ఎస్సై నరేష్ పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఆఫీసర్ జి. వెంకన్న ఏఎస్ఐ మరియు సీడీవో రమేష్‌లు సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టారు. ఇట్టికేసులో సమర్థవంతంగా పనిచేసిన అధికారులను భూపాలపల్లి జిల్లా పోలీసు అధికారి సిరిసెట్టి సంకీర్త్ అభినందించారు.

## వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన సర్పంచ్

మహదేవపూర్, జనవరి 23, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్‌ని కాళేశ్వరం సర్పంచ్ మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ..యువత ఇలాంటి ఆటలు ఆడడం వ్యక్తిగత వికాసానికి తోడ్పడుతుందని ఆటలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు పానెం సంతోష్, మహేశ్, రాకేశ్, కాళేశ్వరం మాజీ ఉపసర్పంచ్ ఆరుట్ల పవన్ పాల్గొన్నారు.

## బాధ్యతయుతంగా పోలీస్ సిబ్బంది పని చేయాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్

### గోరి కొత్తపల్లి పోలీస్ స్టేషన్ తనికి

రేగొండ జనవరి 23 ప్రభాతవార్త :

బాధ్యతగా పోలీస్ సిబ్బంది పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ అన్నారు. శుక్రవారం గోరుకొత్తపల్లి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణం, పరిసరాల శుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధి నిర్వహణ విధానం తదితర అంశాల ను జిల్లా ఎస్పీ సమగ్రంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజల కు స్నేహపూర్వక వాతావరణం కల్పించడంతోపాటు, త్వరిత న్యాయం, పారదర్శక సేవలు అందేలా ప్రతి పోలీస్ సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా విధులు నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఆయన వెంట భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు, రేగొండ ఎస్సై రాజేష్, గోరి కొత్తపల్లి ఎస్సై దివ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## టీఆర్పీ లో పలువురు చేరిక

భూపాలపల్లి, జనవరి 23, ప్రభాతవార్త



భూపాలపల్లి రూరల్ మండలంలోని దూదేకులపల్లి గ్రామంలో పలు పార్టీల నేతలు టీఆర్పీ పార్టీ లో భారీగా చేరారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో దూదేకులపల్లి గ్రామంలో పార్టీ జెండా గద్దె ప్రారంభోత్సవం మరియు జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి టీఆర్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ గారు పాల్గొని జెండా గద్దెను ప్రారంభించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులతో కలిసి జెండాను ఎగరవేశారు.అనంతరం రవి పటేల్ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలోని ప్రతి గ్రామంలో త్వరలోనే టీఆర్పీ జెండా గద్దెలు ఏర్పాటు చేసి జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి గడపకు టీఆర్పీ అజెండా చేరే విధంగా కార్యకర్తలు, నాయకులు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల హక్కుల కోసం ఏర్పడిన ఏకైక పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అని పేర్కొంటూ, బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఉద్యమస్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. పార్టీ గుర్తు కత్తెరను ప్రతి గడపకు చేరేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. 2028లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వచ్చి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న గారిని ముఖ్యమంత్రిగా చేయడమే మన లక్ష్యమని స్పష్టం చేశారు. అందుకు తొలి అడుగుగా భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మన పార్టీ అభ్యర్థిగా మనం గెలిచి పార్టీ అధినేతకు బహుమతిగా అందించాలని, ఈ దిశగా అందరూ ఐక్యంగా కృషి చేయాలని రవి పటేల్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇనుగాల ప్రణయ్ రాజ్, సామల శ్రీలత, మడే సంతోష్ ,శ్రీకాంత్ , ప్రణీత్, మామిడి శ్రీకాంత్ దూదేకులపల్లి గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బస్తీ బాట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు

భూపాలపల్లి, జనవరి 23, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు కార్ల్‌మార్క్స్ కాలనీలో భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బస్తీ బాట కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ !! భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కసారి మనం ఆలోచన చేయాలి ఓటు కు ఉండే ప్రాముఖ్యత మీరు గుర్తించాలి, దాని కొనసాగించాలి. ఇక్కడ ఉండే సింగరేణి కార్మికులు ఆ రోజు బొగ్గు బావులు వస్తున్నాయి అని గ్రామాల నుండి ఉపాధి కోసం వలస వచ్చి ప్రభుత్వ భూములో ఇళ్ళుకట్టుకుని ఉన్న వాళ్ళకి తెలుసు భూపాలపల్లి ఎట్లా ఉండే ఇప్పుడు ఎలా ఉందో ఒక్కసారి గమనిస్తే నక్కకు నాగలోకానికి ఉన్నంత మార్పు మనం చూస్తున్నాం. నేను మొదటి సారి ఎమ్మెల్యే అయినప్పుడు హన్మకొండ నుండి భూపాలపల్లికి రావాలంటే పెద్ద పెద్ద బొందలు ఉన్న రోడ్లు ఉండే... మరి ఆ రోడ్డే అలా ఉంటే మన భూపాలపల్లి పరిస్థితి ఏంటో ఒక్కసారి ఊహించుకోండి. నేను బస్సులో, కారులో నేను వస్తుంటే సార్ ఇగో మా రోడ్లు అని ప్రజలు చూపెడుతుండే. భూపాలపల్లిని సరిగ్గా అభివృద్ధి చేయాలని ఆలోచన చేసి గ్రామ పంచాయతీ గా ఉన్న భూపాలపల్లిని నగర పంచాయతీ చేసి కొన్ని గ్రామాలను భూపాలపల్లి లో కలిపి మున్సిపాలిటీ చేయడం జరిగింది.దాని వల్ల భూపాలపల్లి ఒక్క జిల్లా స్థాయికి ఎదిగింది. జిల్లా కేంద్రం అయిన భూపాలపల్లి పై ఎందుకో రేవంత్ రెడ్డి కి కళ్ళు మండుతున్నాయి. ఇన్ని జిల్లాలు అవసరం లేదని మేడారంలో మంత్రివర్గ సమావేశం పెట్టి జిల్లాలను కుదించేందుకు ఒక్క కమిటీ ఏర్పాటు చేసిన జిల్లాల్ని తొలగించే దాంట్లో మొదటి జిల్లా భూపాలపల్లి అనే విదంగా చేసిండు. ముఖ్యమంత్రికి పరిపాలన చేసే శక్తి లేదు,ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసే ధైర్యం లేదు. ఇప్పటి వరకు ఒక్క హామీ అయిన అమలైందా ప్రజలు గమనించాలి, ఆలోచించాలి. ఈ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి అంట మీ అమూల్యమైన ఓటు బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు.

# వినాశనకర ట్రంపు విధానాలకు వత్తాసు పలుకుతున్న మోడీ

దుగ్గొండి, జనవరి 23, ప్రభాతవార

పెత్తందారి పోకడలతో అశాంతిని సృష్టిస్తూ ఇతర దేశాలపై విచక్షణారహితంగా పనులను విధిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంపు అవలంబిస్తున్న వినాశనకర విధానాలకు బిజెపి మోడీ ప్రభుత్వం వత్తాసు పలకడం దేశ ప్రజలకు హానికరమని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్ ఆందోళన వ్యక్తం చేశారు. సామ్రాజ్యవాద నియంతృత్వ మతత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రపంచశాంతి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఎంసిపిఐ(యు) రాష్ట్ర స్థాయి సైతాంతిక రాజకీయ రెండో రోజు శిక్షణా తరగతుల్లో భాగంగా అంతర్జాతీయ జాతీయ పరిణామాలు కమ్యూనిస్టులు కర్తవ్యం అనే అంశంపై పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ అధ్యక్షత వహించగా జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్ ప్రసంగిస్తూ ప్రపంచంలో యుద్ధాలను ప్రేరేపిస్తూ అశాంతిని సృష్టించే విధంగా తద్వారా తన దేశంలోని అణ్వాయుధాల వ్యాపారాన్ని విస్తృతపరచుకోవడానికి లాటిన్ అమెరికా దేశాల చమురుపై గుత్తాధిపత్యాన్ని సాధించడానికి



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ఈ క్రమంలోనే వెనిజులా అధ్యక్షుడు మధురోను అక్రమంగా బంధించి తన నియంతృత్వాన్ని చాటాడని తనను సమర్థించని ఇతర దేశాలపై పన్నుల పేరుతో బెదిరింపులకు పాల్పడుతున్నారని పరోక్షంగా యుద్ధ వాతావరణాన్ని ప్రేరేపిస్తున్నారని అలాంటి సామ్రాజ్యవాద అమెరికా ట్రంప్ విధానాలకు మోడీ వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసం అని అయినా ట్రంపు మాత్రం భారత్ పై పన్నుల భారం మోపుతూనే ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో కోట్లాదిమంది ప్రజలకు రోజువారి ఉపాధి కరువై కనీసం అవసరాలు తీర్చుకోలేక రెండు పూటల తిండి లేక ఇబ్బందులు పడుతుంటే ఎంతో కొంత ఉపయోగపడే జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని నీరు గార్చే విధంగా చట్టాన్ని మార్చి వేశారని ఇది సరైన చర్య కాదన్నారు. ప్రత్యేక ఓటర్ల సవరణ పేరుతో కోట్లాదిమంది ప్రజల ఓట్లను కుంటి సాకులతో తొలగించి తమకు అనుకూలమైన ఓటర్లను మాత్రమే జాబితాలో ఉంచుతున్నారని తద్వారా ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని అభాష్యం పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు కార్మిక కూలి వ్యతిరేక విధానాలతో శ్రామికుల జీవితాలను అతలాకుతలం చేస్తున్న మోడీ విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, జనవరి 23, ప్రభాతవార్త



మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యం భద్రయ్య, సోదరి గుంటి వెంకటమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ శుక్రవారం మృతి చెందింది. ఈ మేరకు కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మృత దేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు పులిశెరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, బాణోత్ వీరన్న నాయక్, బోనగిరి స్వామి, లావుడ్యా వెంకన్న, నాయకులు బోనగిరి సారయ్య, బాధవత్ వీరు, పెద్దమ్మల రాజేందర్, మాలోత్ బాలాజీ, మహిళ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షురాలు చిలుక రామక్క, మైనారిటీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ కయాజ్, వార్డు సభ్యులు ఒంటరి రాజు, బాధవత్ సురేష్, పడిదం కట్టస్వామి, తేజవత్ శివ, ఒంటరి అశోక్, తేజవత్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సహకారానికి తమ వంతు కృషి



చెన్నారావుపేట, జనవరి 23, ప్రభాతవార్త

వ్యక్తి అనారోగ్యంతో ఉన్నందున కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున సహకారం అందేలా కృషి చేస్తామని మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్ భరోసా కల్పించారు. మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన శీలం రాజు ఈ మధ్యనే అనారోగ్య కారణంగా సర్జరీ చేయగా కాలు తీసివేశారు. బాధిత వ్యక్తిని శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని విధాలుగా వారి కుటుంబాన్ని ఆదుకుంటామని మనోధైర్యం కల్పించారు అలాగే బాధితుడికి గ్రామ కాంగ్రెస్ పార్టీ తరఫున రూపాయలు 20,500 లు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధార రంజిత్, ఉప సర్పంచ్ బండి హరీష్, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, మాజీ సర్పంచ్ బండి బాలరాజు, వార్డు సభ్యులు అమీనాబాద్ తండా సర్పంచ్ జాటోత్ పత్ని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి



దుగ్గొండి, జనవరి 23, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో 100 ప్రసవాలు అయ్యేలా చేయాలని డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది ఓపి రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాతూట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం అందిస్తుందన్నారు. చిన్న పిల్లలకు టీకాలు 100 పూర్తయ్యేలా చేయాలన్నారు గ్రామాల్లో గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. సమయపాలన పాటించాలన్నారు. పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ రాజ్, డాక్టర్ రాకేష్, హెచ్ ఈ ఓ సాంబయ్య, సంధ్యారాణి, స్టాఫ్ నర్స్ సబిత, జ్యోతి, ఎల్టి స్వప్న, నువ్వు తాగు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సరస్వతి మాత వసంత పంచమి వేడుకలు



దుగ్గొండి, జనవరి 23, ప్రభాతవార్త

దుగ్గొండి మండలంలోని ముద్దునూరు పాఠశాలలో సరస్వతి మాత వసంత పంచమి వేడుకలు శుక్రవారం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ పశుల సునంద సదానందం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంప్రసాద్ సరస్వతి సరస్వతి మాత విగ్రహానికి పాలాభిషేకం చేశారు. సార్ సరస్వతి మాత విగ్రహానికి పాలాభిషేకం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలను బలోపేతం చేసే విధంగా మాట్లాడుతూ పాఠశాల ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అచ్చయ్య, హరినాథ యాసిన్, పద్మ, పంచాయతీ కార్యదర్శి అనిల్, పూజారులు క్రిష్టోజు రవి, స్వాములు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



చెన్నారావుపేట, జనవరి 23, ప్రభాతవార్త

మండలం లోని ఎంఆర్సి కార్యాలయం లో జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా మండలం లోని హైస్కూల్ స్థాయి విద్యార్థులకు శుక్రవారం వ్యాస రచన ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. పెద్దలు, తల్లిదండ్రులు 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. కాగా వ్యాసరచనలో మహమ్మద్ ఆయేషా ముస్కాన్. (ప్రథమ మోడల్ స్కూల్)కె. సుష్మిత( ద్వితీయ)కేజీబీవీ) ఉపన్యాస పోటీలలోకె. నిత్య (ప్రథమఉప్పరపెల్లి.) బి. రాజేందర్. (ద్వితీయ జల్లి.) గెలుపొందిజిల్లా సాయికి ఎంపిక కావడం జరిగింది అన్నారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, వెంకటేశ్వర్లు ,యశోద, ఎం. ఆర్. సి. సిబ్బంది. స్వప్న, అశోక్, యాదగిరి సీఆర్పీ లు పాల్గొన్నారు.

## మద్ది మేడారం జాతరలో రాతి దర్వాజా ఏర్పాటు



నల్లబెల్లి, జనవరి 23, ప్రభాతవా

మద్ది మేడారం జాతరలో నాగమయ్య పుట్ట భవనానికి రాతి దర్వాజా నిర్మాణ పనులను శుక్రవారం జాతర చైర్మన్ పబ్బు రాజేష్ చేపట్టారు. గత కొంతకాలంగా భవనానికి కర్రతో చేసిన దర్వాజా ఉండడంతో ఆ దర్వాజా పుచ్చు పట్టి శిథిలావస్థకు చేరుకోవడంతో ఇది గమనించిన జాతర పూజారి దురిశెట్టి నాగరాజు తో పాటు జాతర చైర్మన్ పబ్బు రాజేష్ ఇటీవల రాతి దర్వాజా ఏర్పాటుకు శ్రీకరం చుట్టారు. జాతర సమయం సమయం దగ్గర పడడంతో దాతల సహకారంతో భవనానికి రాతి దర్వాజా నిర్మాణం చేపట్టినట్లు చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు పల్లె సర్పంచ్ ఎరుకల లలిత రఘున జాతర కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## మద్ది మేడారం జాతరను విజయవంతం చేయాలి



నల్లబెల్లి, జనవరి 23, ప్రభాతవార్త

రాబోయే మద్ది మేడారం జాతరను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండలంలోని భద్రతండ సర్పంచ్ జాటోత్ రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం మద్ది మేడారం జాతర గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ నుండి జరుగు మద్ది మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను నల్లబెల్లి మండలం తో పాటు పరిసర మండలాల ప్రజలు వరంగల్ జిల్లాతో పాటు ఇతర జిల్లాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. వనదేవతలైన సమ్మక్క సారలమ్మలు మన ఇంటి ఇలవేల్పులని కోరుకున్న వారికి కొంగుబంగారంగా వెలసిల్లుతున్న వనదేవతల దర్శనం మొక్కులు అప్పగిస్పుచడం అదృష్టంగా భావించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రహీం ఉపసర్పంచ్ తేజావత్ గణేష్ వార్డు సభ్యులు రాందాస్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో తప్పిన పెను ప్రమాదం

అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పట్టిన ఘటన.
భక్తులపై కూలిన లైటింగ్ నేమ్‌బోర్డు.
ప్రాణాపాయం నుండి బయటపడ్డ భక్తుడు.
భక్తుడికి గాయా లైనా ఘటన బయటకు
ఒక్క కుండ అధికారుల మంత్రాంగం..



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మేడారం జన జాతరలో అధికారుల నిర్లక్ష్యం మరోసారి బహిర్గతమైంది. జాతర ఏర్పాట్లలో భాగంగా ఏర్పాటు చేసిన లైటింగ్ నేమ్‌బోర్డు ఒక్కసారిగా కూలిపోవడంతో భారీ ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఒక భక్తుడు గాయపడగా, అతడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అదృష్టవశాత్తూ ఆ సమయంలో భక్తుల రద్దీ తక్కువగా ఉండటంతో ప్రాణనష్టం జరగలేదని జాతరలో చర్చ సాగుతోంది.జంపన్నవాగు నుంచి గద్దెలకు వెళ్లే ప్రధాన రహదారిలోని హరిత వై-జంక్షన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అదే సమయంలో భక్తుల సంఖ్య ఎక్కువగా ఉండి ఉంటే పరిస్థితి ఎంత దారుణంగా మారేదో



ఊహించుకోవడానికే భక్తులు భయపడుతున్నారు. జాతర వంటి అత్యంత సున్నితమైన ఆధ్యాత్మిక సమాగమంలో ఇలాంటి నిర్లక్ష్యం ఎలా జరుగుతుందన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. లైటింగ్ నేమ్‌బోర్డు కూలిన ఘటనపై అధికారుల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై తక్షణమే స్పష్టత ఇవ్వాల్సిన అధికారులు, విషయం బయటకు పొక్కకుండా అడ్డుకట్ట వేసే ప్రయత్నాల్లో ఉన్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.జాతర నిర్వహణలో జరిగిన నిర్లక్ష్యాన్ని దాచిపెట్టేందుకు అధికార యంత్రాంగం మంత్రాంగం నడుపుతోందన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. లైటింగ్ నేమ్‌బోర్డులు ప్రభుత్వానివా..? లేక ప్రైవేటువా...? అన్న ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వచ్చాయి.అవి ప్రైవేటువైతే భద్రతా నిబంధనలు ఎందుకు అమలు చేయలేదని, భక్తుల ప్రాణాలకు బాధ్యత ఎవరిదన్న ప్రశ్నలు ఉత్కంఠ కలిగిస్తున్నాయి.లైటింగ్ నేమ్‌బోర్డు కూలడానికి గల కారణాలపై పోలీసులు విచారణ చేపట్టినట్లు సమాచారం. అయితే విచారణ పేరుతో కాలయాపన కాకుండా, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని భక్తులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మేడారం వంటి మహా జాతరలో చిన్న నిర్లక్ష్యమే పెను విషాదానికి దారి తీస్తుందన్న నిజాన్ని అధికారులు ఎప్పుడైనా గుర్తిస్తారా...? లేదా అనే ప్రశ్న ఇప్పుడు అందరి నోటా వినిపిస్తోంది.

# ములుగు వార్త

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటర్ ప్రతిజ్ఞ.

ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు సంకల్పం.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర ఉద్యోగులతో ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తు చేసుకుంటూ, స్వేచ్ఛాయుతంగా, పౌరులు వినియోగించు కోవాలని అన్నారు. ప్రతి పౌరుడు ఓటు హక్కును బాధ్యతా యుతంగా వినియోగించినప్పుడే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఓటు హక్కు రాజ్యాంగం మనకు కల్పించిన విలువైన హక్కు అని, దానిని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో నిజాయితీ, పారదర్శకత, సమానత్వం వంటి విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులపై ప్రత్యేకంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్ జీ, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ఎం. సంపత్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 5వ బెటాలియన్ ఎస్డిఆర్ఎఫ్ సాహస రక్షణ.

జంపన్న వాగులో ముగ్గురిని సురక్షితంగా కాపాడిన
సిబ్బందికి అభినందనలు.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** తెలంగాణ అతిపెద్ద జాతర మేడారం సందర్భంగా జంపన్న వాగు వద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తుండగా జరిగిన ప్రమాదంలో మునిగిపోతున్న ముగ్గురిని ఎస్‌డీఆర్ఎఫ్ విపత్తు 5వ బెటాలియన్, తెలంగాణ ప్రత్యేక పోలీస్ పోలీస్ సిబ్బంది సాహసోపేతంగా రక్షించారు. జంపన్న వాగులో పుణ్యస్నానాలను ఆచరించడానికి వచ్చిన భూపాలపల్లి వాసులు మేకల జంపయ్య (36), మేకల సరిత( 14) మేకల శిరీష (13) ముగ్గురు అకస్మాత్తుగా నీటిలో మునిగిపోవడంతో, అక్కడ విధుల్లో ఉన్న ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది రాందాస్,ప్రవీణ్,రాజశేఖర్, రవి, రాజు, హరీష్ లు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు.మునిగిపోతున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.రక్షించబడిన వారి కుటుంబ సభ్యులు ఎస్డిఆర్ఎఫ్ రక్షక బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు



తెలియజేస్తూ, తమ కుటుంబ సభ్యుల ప్రాణాలను కాపాడినందుకు ధన్యవాదాలు తెలిపారు. మేడారం జాతర వంటి మహా ఆధ్యాత్మిక కార్యక్రమంలో ప్రజల ప్రాణ భద్రత కోసం ఎస్డిఆర్ఎఫ్ ఎల్లప్పుడూ అప్రమత్తంగా విధులు నిర్వహిస్తుందని, ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా ప్రజలకు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటుందని 5వ బెటాలియన్ కమాండెంట్ కె.సుబ్రహ్మణ్యం పేరుకొన్నారు.సిబ్బందికి కమాండెంట్ అభినందనలు తెలియజేశారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** గణతంత్ర దినోత్సవ వేడుకలకు అంగరంగ వైభవంగా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని వాటికి సంబంధించిన ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ వేడుకలను కలెక్టరేట్ లో నిర్వహించాలని నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని అది.కారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల రావు, డిసి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేని, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి,డిసిఓ సర్దార్ సింగ్, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## మేడారానికి కేంద్ర ప్రభుత్వం 3కోట్ల 70 లక్షల నిధులు కేటాయింపు

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.

మేడారంకి జాతీయ హోదా కల్పించాలని గత కొంతకాలంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. అంతేకాకుండా దక్షిణాది కుంభమేళాగా ప్రసిద్ధిగాంచి ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం 3 కోట్ల 70 లక్షల నిధులను విడుదల చేసింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో ఈ నిధులను కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా మంజూరు చేశాయి. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే మేడారం జాతరకు దేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు తరలివస్తుండటంతో.. భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిధులను విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

## గంజాయి స్వాధీనం

ఇద్దరు నిందితులు అరెస్టు

**కాజీపేట్ జనవరి23(ప్రభాతవార్త)** విష్ణుపురి కాజీపేట్ ఏరియాలో ఉదయము 11 గంటల ప్రాంతంలో ఎస్ఐ.శివ పెట్రోలింగ్ చేయుచుండగా ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా ఉన్నా వారిని విచారించగా వారి వద్ద గాంజా ప్యాకెట్లు లభించాయి.నిందితులు గోరంటల.రోహన్,21సం,విష్ణుపురి రాచర్ల.రాజు 23 సం"ప్రశాంత్ నగర్ ఇద్దరి వద్ద నుండి 115 గ్రాముల ఎండు గంజాయి స్వాధ్నీన చేసుకున్నారు.వారిపై విచారణ జరిపి ఎస్సై,నవీన్, కేసు నమోదు చేశారు.ఇట్టి చర్యలు పాల్పడిన వారిపై చట్టరీత్యా తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మేడారంలో మాంసపు వ్యర్థాల సేకరణ షురూ

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.



మేడారం మహా జాతర సందర్భంగా జిల్లా పంచాయతీ శాఖ పారిశుధ్య పనుల నిమిత్తం ఇప్పటికే మేడారంలో అనేక చర్యలు చేపట్టింది. గత కొద్దిరోజులుగా రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు జిల్లాల నుంచి కూడా వరదేవతల దర్శనానికి ముందస్తు మొక్కుల చెల్లింపుకు భక్తులు పెద్ద ఎత్తున మేడారం చేరుకుంటున్నారు. ఈ క్రమంలో మేడారం జాతర పరిసర ప్రాంతాల్లో అనేక వ్యర్థాలు పోగుపడుతున్నాయి.వీటిని సేకరించి నిర్దేశించిన డంపింగ్ యార్డులకి తరలించడానికి జిల్లా పంచాయతీ అధికారి కొండ వెంకయ్య పారిశుధ్య చర్యలు చేపట్టారు.

## మార్నింగ్ వాక్ లో మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు

భూపాలపల్లి, జనవరి 23, ప్రభాతవార్త



గుడ్ మార్నింగ్ భూపాలపల్లి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ స్టేడియంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం పూట ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, వారితో కలిసి వాకింగ్ చేయడం జరిగింది. అనంతరం సింగరేణి ఆధ్వర్యంలో తమ హయాంలో ఏర్పాటు చేసిన జిమ్ సెంటర్ పరిశీలించారు. సింగరేణి జీఎంతో మాట్లాడి కేవలం సింగరేణి ఉద్యోగులకే కాకుండా సామాన్య ప్రజలు కూడా అందుబాటులోకి తెస్తామని చెప్పారు. అనంతరం అందరితో కలిసి తేన్నీరు (టీ) సేవించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి సిద్దు, మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ తదితరు పాల్గొన్నారు.




## ఉద్యోగుల పిఆర్సీపై చిత్త శుద్దేది

### పెండింగ్ బిల్లులు చెల్లించాలి..

### టీఎస్ యు టీ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి

**వెంకటాపురం ప్రభాతవార్త** ఉద్యోగుల పిఆర్ సి వెంటనే ప్రభుత్వం ప్రకటించాలని టి ఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి డిమాండ్ చేసారు. వీసం బుచ్చయ్య ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం, ఆశ్రమ ప్రాథమిక పాఠశాల లక్ష్మి నగరంలో విధులు నిర్వర్తిస్తున్నారు. వీసం బుచ్చయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రశాంగించారు. వీసం బుచ్చయ్య 39 సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా నిబద్ధతతో పనిచేసి, గిరిజన విద్యార్థుల్లో వెలుగులు నింపారని కొనియాడారు. పేద పిల్లలకు తన స్వంత డబ్బులతో పిల్లల అవసరాలు తీర్చి, చదువు కొనసాగేటట్లు చూసిన గొప్ప మానవతావాది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పి ఆర్ సి అమలు చేయక రెండున్నర సంవత్సరాలు కావస్తుందన్నారు. ప్రభుత్వం పి ఆర్ సి ప్రకటించకపోవడం వలన ఉద్యోగులు నష్టపోతున్నా రన్నారు. ఉద్యోగులకు వెంటనే పి ఆర్ సి అమలు చేయాలని కోరారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని, సిపిఎస్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు.



వీసం బుచ్చయ్య గ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి టి ఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు గొప్ప సమ్మారావు, కె రంజిత్ కుమార్,ఎం వెంకటేష్,వెంకటాపురం విద్యాశాఖ అధికారి జి వి వి సత్యనారాయణ , ములుగు జిల్లా అధ్యక్షులు పి సమ్మయ్య,ఉపాధ్యక్షులు జె వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి అర్ వాసుదేవరెడ్డి, సి పి ఎం ములుగు జిల్లా కార్యదర్శి సాంబాశివ ,టి ఎస్ యు టి ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు సృజన్ ప్రసాద్, జనగామ అధ్యక్షులు చంద్రశేఖర్, ములుగు జిల్లా కోశాధికారి ఎం వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి కొండ వెంచయ్య,వివిధ సంఘాల జిల్లా బాధ్యులు, టి ఎస్ యు టి ఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మంత్రి తనయుడి పరామర్శ

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



మండలం లోని జవహర్ నగర్ గ్రామానికి చెందిన త్రికోవేల నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క తనయుడు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సూర్య శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నారాయణ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకోవడంతో పాటు ఆర్థిక సాయం అందించారు. నారాయణ కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సూర్య తో పాటు గ్రామ సర్పంచ్ బానోత్ జేల్ సింగ్,ఉపసర్పంచ్ తిరుపతి కృష్ణ,నాయకులు మారం సుమన్ రెడ్డి,రుద్రారపు మమత, కాసర్ల రాజు, గ్రామస్తులు సరసాని రవీందర్ రెడ్డి,తిరుపతి(మొండయ్య), అప్పిడి మహిపాల్ రెడ్డి,మేకల రాజేష్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్‌లో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరము

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త:



మండలంలోని జవహర్ నగర్ గ్రామంలో శుక్రవారం జిల్లా పశుగణాభి.వృద్ధి సంస్థ ములుగు మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరము నిర్వహించారు. ఈ శిబిరమును సర్పంచ్ శ్రీ డాక్టర్ బానోత్ జైల్ సింగ్ ప్రారంభించారు. ఈ శిబిరమునకు 62 పశువులు రాగా వాటికి స్థానిక డాక్టర్ మహతి గర్భకోశ వ్యాధి నిర్ధారణ ద్వారా ఉచితంగా మందులు పంపిణీ చేసి మాట్లాడుతూ.. లింగ నిర్ధారణ చేసిన ఆడ దూడలు పుట్టే స్కీము గోపాల మిత్రల వద్ద అందుబాటులో ఉన్నదని రైతులు వినియోగించుకోవాలని తెలియజేశారు. జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ ఈ.ఓ. సంపత్ రావు మాట్లాడుతూ పాడి రైతులు చూడి నిలువని పశువులు ఏమైనా ఉంటే ఇటువంటి క్యాంపులలో చూపించే విధంగా చూసుకోవాలని అదేవిధంగా పాడి పశువులకు విధిగా పచ్చిగడ్డి, మినరల్ మిక్చర్ అందించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు డి.వి.ఎ.హెచ్.ఓ కొమురయ్య, ఏ.డి లు రఘుబాబు, గోపాలకృష్ణ, డాక్టర్లు నవత, శ్రీనిధి, మరియు స్థానిక గోపాలమిత్రల సూపర్వైజర్ ఆయిలుమల్లు, శనిగరపు గణేష్, రాజేందర్, లతోపాటు ఉపసర్పంచ్ కృష్ణ, కారోబార్ తులసిమొగ్గ కిషన్, రైతులు రవీందర్ రెడ్డి,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మేడారంలో గత 15 రోజులుగా బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నటువంటి అధికారులు సిబ్బందిని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బందోబస్తు కోసం వచ్చేటువంటి పోలీసులకు మంచి వసతి, భోజనం సదుపాయాలు కల్పించడం మన బాధ్యత అని అన్నారు. అలా చేయగలిగినప్పుడే అధికారులు సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహిస్తారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత 15 రోజులుగా మేడారం జాతర బందోబస్తు విధుల కోసం వచ్చినటువంటి అధికారులు సిబ్బందికి మంచి భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినటువంటి అధికారులు మరియు సిబ్బందిని ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏ ఎస్ పి మనన్ బట్, ఐపీఎస్, ములుగు డీఎస్పీ రవీందర్, పస్ర సిఐ దయాకర్, మేడారం ఎస్ హెచ్ ఓ కమలాకర్ పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయమును దర్శించుకున్న ప్రముఖులు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :





మండలంలోని పాలంపేట గ్రామంలో గల యునెస్కో గుర్తింపు పొందిన ప్రముఖ శైవక్షేత్రం శ్రీ రామలింగేశ్వర స్వామి రామప్ప దేవాలయాన్ని శుక్రవారం ప్రముఖులు దర్శించుకున్నారు. వరంగల్ జిల్లా తొర్రూరు జడ్జి ధీరజ్ కుమార్ కుటుంబ సభ్యులు మరియు నారాయణపేట అడిషనల్ కలెక్టర్ కొయ్యడ ప్రవీణ్ కుమార్ (ఐఎఎస్) కుటుంబ సభ్యులతో పాటు అమెరికా దేశానికి చెందిన నిక్ బెండర్స్, టెడ్డి, లు దేవాలయాన్ని దర్శించుకున్నారు. వీరికి ఆలయ పూజారులు హరీష్ శర్మ ,ఉమా శంకర్ లు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదములు అందించారు. గైడ్ విజయ్ కుమార్ దేవాలయం విశిష్టత గురించి వివరించారు. వారి వెంట స్టేట్ గైడ్ శశి మనోహర్ తోపాటు దేవదాయ, రెవిన్యూ, పర్యాటక, శాఖ ల సిబ్బంది, టూరిస్ట్ పోలీసులు, ఉన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటు హక్కు పై అవగాహన ర్యాలీ

ప్రభాతవార్త ఏటూర్ నాగారం జనవరి 23:

జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కే రాధిక ఆధ్వర్యంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల ఏటూర్ నాగారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్ లు మరియు విద్యార్థినీలు ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ నినాదాలు చేస్తూ శుక్రవారం ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి.ప్రమీల వైస్ ప్రిన్సిపల్ సృజన ఏవో సమ్మయ్య, మంజుల రమాదేవి, వెంకటలక్ష్మి , శ్రావణి, రజిత, కవిత ,స్వప్న, సరిత వెన్నెల తదితరులు పాల్గొన్నారు.




## వీరభద్ర స్వామి దేవాలయం హుండీ లెక్కింపు

**భీమదేవరపల్లి: జనవరి 23 ( ప్రభాత వార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ముగిసిన సందర్భంగా దేవాదాయ శాఖ పరిశీలకు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు.ఈ సందర్భంగా వివో మాట్లాడుతూ వీరభద్ర స్వామి ఆలయ ఆదాయం 26,78,181 రూపాయలు సమకూరినట్లు తెలిపారు. అనంతరం నగదు మొత్తాన్ని యూనియన్ బ్యాంక్ అకౌంట్ లో జమ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ బొజ్జపురి అశోక్ ముఖర్జీ, మాజీ ఉపసర్పంచ్ సిద్ధమల్ల కృష్ణ, పూదరి రవీందర్, కంకల సదానందం, బుర్ర రంజిత్, రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు, సరస్వతి సేవాసమితి సభ్యులు, కొత్తకొండ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, యూనియన్ బ్యాంక్ సిబ్బంది, అర్చకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ ఎక్సెలెన్స్‌కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్, స్నేహ శబరిష్

కాజీపేట్ జనవరి23(ప్రభాతవార్త)

మడికొండ గురుకులంలో జేఈఈ,ఐఐటి కోచింగ్'మిషన్ ఎక్సెలెన్స్' కార్యక్రమాన్ని ప్రారంభించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, జిల్లాలోని విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేకంగారూపొందించిన జేఈఈ,ఐఐటి, ఎన్ఈఈటి, ఈఏపీసిఈటి కోచింగ్ "మిషన్ ఎక్సెలెన్స్" కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్,స్నేహ శబరిష్ మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలికలు)లో శుక్రవారం ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో చేపట్టిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులలో ప్రతిభ కనబరిచిన టాపర్లను ఎంపిక చేసి, మొత్తం 80 మంది




విద్యార్థులకు (40 బాలికలు, 40 బాలురు) ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో జేఈఈ, ఐఐటి, ఎన్ఈఈటి, ఈఏపీసిఈటి, పరీక్షలకు ప్రత్యేక శిక్షఅందించనున్నారు.ఈ శిక్షణ శిబిరాన్ని కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు ప్రతిభలో ఏ మాత్రం తక్కువ కాదని, సరైమార్గదర్శకత్వం, నాణ్యమైన కోచింగ్ లభిస్తే జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉన్నత ర్యాంకులు సాధించగలరని తెలిపారు.ఈ లక్ష్యంతోనే"మిషన్ ఎక్సెలెన్స్" కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు.70 రోజుల పాటు నిర్వహించనున్న ఈ శిక్షణ శిబిరంలో ,అనుభవజ్ఞులైన కేఎంసి, ఎన్ఐటి ప్రొఫెసర్లు, జిల్లాలోని సీనియర్ కళాశాల అధ్యాపకుల ద్వారా అకడమిక్ శిక్షణ, మోడల్ పరీక్షలు, డౌట్ క్లియరింగ్ సెషన్లు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (డిఈఐఓ) అజ్మీరా గోపాల్ ఆధ్వర్యంలో, జిల్లా సమన్వయ అధికారి మడికొండ కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాబాలురువర్ధన్నపేట ప్రిన్సిపాల్ కుమారస్వామి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## శ్రమించే తత్వం పట్ల ప్రేమ పెంచడానికే ఎన్ఎస్ఎస్ శిబిరం

### ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆసనాల శ్రీనివాస్

ధర్మసాగర్ జనవరి 23( ప్రభాతవార్త ):



ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మసాగర్ జాతీయ సేవా పథకం యూనిట్ ఆధ్వర్యంలో దేవునూరు లో 7 రోజుల శీతా కాలం శిబిరం ప్రారంభం అయ్యింది.ప్రారంభ సమావేశం యన్ యస్ యస్ అధికారి సిద్దోజు మంజుల అధ్యక్షతన జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మసాగర్ ప్రిన్సిపల్ అస్నాల శ్రీనివాస్ విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థులలో శ్రమించే తత్వం పట్ల ప్రేమను పెంచడానికి ,సామాజిక భాద్యతను కలిగించడం కోసం ఈ శిబిరం ఉపయోగపడుతుందని అన్నారు.మానవత్వంలో దివ్యత్వం ఉందని వాలంటీర్లు చాటి చెప్పాలని కోరారు.శ్రమతో ఏర్పడిన సమాజంలో శ్రమ చేయని వారికి చోటు లేదని అన్నారు.విశిష్ట అతిథి గ్రామ సర్పంచ్ హింగే రవీందర్ మాట్లాడుతూ గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం యన్ యస్ యస్ కార్యక్రమాలు చేయడం సంతోషం అన్నారు.గ్రామ ప్రజలలో డిజిటల్ విప్లవ అనుకూల ప్రతికూల అంశాల గూర్చి,దుర్వ్యసనాల బారిన పడకుండా చైతన్య పరిచే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.పర్యాటక అరణ్య ప్రాంతంగా గుర్తింపు పొందిన దేవునూరు గ్రామంలో పర్యావరణ పరిరక్షణ స్పృహ పెంచడానికి కృషి చేయాలని కోరారు రాష్ట్ర ఉత్తమ యన్ యస్ యస్ అధికారి డాక్టర్ ఆర్ ప్రవీణ్ యన్ యస్ యస్ లక్ష్యాలను వివరించి విద్యార్థులలో ఉత్తేజం నింపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సునంద ,అధ్యాపకులు బాబూరావు వేణు ,రవళి ,రాజేందర్ ,ఉషా రాణి,గ్రామ యువజన నేతలు అవేలి శ్రీనివాస్ ,సంగేకారి యువరాజ్ ,యశ్వంత్,ఉపాధ్యాయులు విద్యార్థులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## సొసైటీ గోదాంల కొరకు స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

ఆత్మకూర్ ప్రభాతవార్త జనవరి 23



శుక్రవారం ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామంలో పి ఎ సి ఎస్ పెద్దాపురం సొసైటీ గోదాం ల కొరకు అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....సొసైటీ గోదాంల నిర్మాణానికి అవసరమైన అన్ని అనుమతులు త్వరితగతిన పూర్తి చేసి గోదాంల నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్మిస్తున్న సోలార్ ప్లాంట్ కు సంబంధించిన భూములను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్ ,సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాజు ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు మాజీ జెడ్పిటిసి అంబటి రాజస్వామి , కంచ రవికుమార్ పనికిరాల వాసు తదితరులు అందరు పాల్గొన్నారు.

## హసన్ పర్తి లో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

హసన్ పర్తి, జనవరి 23, ప్రభాతవార్త.



హసన్ పర్తి మండల కేంద్రంలోని నేతాజీ శిశు మందిర్ పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో గ్రామంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పాఠశాల విద్యార్థులు వివిధ దేశభక్తుల వేషధారణలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో జరిగిన వేడుకల్లో ఆర్ఎస్ఎస్ ప్రచారక్ అభినవ్ ఆచార్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలను కలిగి ఉండడంతో విదేశాల్లో ఆజాద్ హింద్ పౌజ్( ఇండియన్ నేషనల్ ఆర్మీ) ను స్థాపించి స్వాతంత్ర సంగ్రామంలో పాలుపంచుకున్నాడని గుర్తు చేశాడు. నేతాజీ జైహింద్ అనే నినాదం ను ఇచ్చి దేశ ప్రజల్లో స్వాతంత్ర ఆకాంక్షను ఉసిగొల్పాడు. అలాంటి గొప్ప దేశభక్తుడి గురించి నేటితరం విద్యార్థులు, యువకులు తెలుసుకొని దేశభక్తిని పెంపొందించుకోవాలని ఆయన సూచించాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితోపాటు గుండా మీది కృష్ణమోహన్, మేకల హరిశంకర్, పాపిశెట్టి అభిలాష్, పోలా పాక అభిలాష్, కందుకూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హసన్ పర్తి లో వార్త క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన సీఐ చేరాలు

హసన్ పర్తి, జనవరి 23, ప్రభాతవార్త.



వార్త దినపత్రికకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను హనుమకొండ ఆర్ సి ఇంచార్జ్ ఎలుక రాజు సదానందం ఆధ్వర్యంలో హసన్ పర్తి సిఐ వట్టే చేరాలు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చల్ల రాకేష్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించాడు. ఈ సందర్భంగా సిఐ చేరాలు మాట్లాడుతూ వార్త యందు జగత్తు వర్థిల్లుచుండు అనే విధంగానే ఏ రాజకీయ పార్టీకి వత్తాసు పలకకుండా ప్రజల పక్షాన నిలబడి సమస్యలను లేవనెత్తడంలో ముందు వరుసలో ఉంటుందని తెలిపాడు. గతంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో వార్త దినపత్రిక చేరని గడప అంటూ లేదని వార్తా వైభవాన్ని కొనియాడారు. సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాకేష్ రెడ్డి మాట్లాడుతూ 30 ఏళ్ల పాటు పత్రికా రంగంలో సేవలు అందిస్తూ , నేటి సోషల్ మీడియా ప్రభావంలో సైతం తన ఉనికిని కాపాడుకోవడం గొప్ప విషయంగా పేర్కొన్నాడు .ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్సైలు దేవేందర్, శీలం రవి, సుజిత్ రెడ్డి, సీతంపేట సర్పంచ్ మేక రమ్య భగవాన్ రెడ్డి, నాగారం సర్పంచ్ సందరాజు లావణ్య సంతోష్, పెంబర్తి సర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి, మడిపల్లి సర్పంచ్ బుర్ర రంజిత్ కుమార్, జయగిరి సర్పంచ్ తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, సుధన్ పల్లి, సిద్ధాపూర్, బైరాన్ పల్లి, తదితర గ్రామాల సర్పంచులు , ఉప సర్పంచులు పాల్గొన్నారు.

## కాగితాల జయశంకర్ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త సుబేదారి:

శుక్రవారం రోజు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను హనుమకొండలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కాగితాల జయశంకర్ మాట్లాడుతూ 43వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ యువగళం పాదయాత్రతో టిడిపి ను అధికారంలోకి తీసుకువచ్చి తండ్రికి తగ్గ తనయుడు అని నారా లోకేష్ రూపించుకున్నారన్నారు కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన ఏకైక వ్యక్తి నారా లోకేష్ అన్నారు పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికీ తగిన గుర్తింపు లభిస్తుందన్నారు.. బర్ల యాకూబ్, మాడగాని మనోహర్, కిన్నెర సుధాకర్, అనిశెట్టి సతీష్, రవీందర్ గుప్తా, బింగి మల్లేశం ఉన్నారు.



## సెయింట్ ఆంథోనీ హైస్కూల్ లో ఘనంగా వసంత పంచమి అక్షరాభ్యాసం

ధర్మసాగర్ జనవరి 23 (ప్రభాతవార్త ):

శుక్రవారం వసంత పంచమి సందర్భంగా ధర్మసాగర్ మండలం కరుణాపురం గ్రామంలో గల సెయింట్ ఆంథోని పాఠశాల లో గాయత్రి హోమం వసంత పంచమి అక్షరాభ్యాసం జరిగింది.శ్రీ గాయత్రి పరివార్ (శాంతి కుంజ్) ఆధ్వర్యంలో గాయత్రి హోమం వసంత పంచమి అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా జరిగింది. పాఠశాల చైర్మన్ రాజారపు ప్రభుదేవ్ ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు పండితులచే గాయత్రి హోమం జరిపించి అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం మహర్షి గోశాల అధ్యక్షులు సర్జన రమేష్ గురూజీ చింతగట్టు క్యాంప్ హనుమకొండ చే విద్యార్థులకు ఆయుర్వేదం పై అవగాహన ప్రసంగం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అనూష ప్రిన్సిపల్ అశోక్ కరుణాపురం గ్రామ సర్పంచ్ గుర్రపు రీనా ప్రవీణ్ గాయత్రి పరివార్ సభ్యులు గౌరిశెట్టి వెంకటేశ్వర్లు రామక్రిష్ణ రామస్వామి చంద్రయ్య విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# మేడారం జాతర కు 290 ప్రత్యేక బస్సులు

**వరంగల్ సిటి జనవరి23 ప్రభాతవార్త**

మేడారం మహా జాతరకు వరంగల్ బస్ స్టేషన్ నుండి ఈనెల 25 నుండి ఫిబ్రవరి1 వరకు ప్రత్యేక బస్సులు నడపడం జరుగుతుందని అధికారులు తెలిపారు. సుమారు లక్షకు పైగా ప్రయాణికులు వరంగల్ బస్ పాయింట్ నుండి మేడారం జాతరకు ప్రయాణిస్తారని అంచనా ఉంది. ఇందుకుగాను 290 బస్సులను అందుబాటులో ఉంచడం జరిగింది. పరిస్థితి బట్టి మరిన్ని బస్సులను ఏర్పాటు చేయడం కోసం సిద్ధం గా ఉన్నామన్నారు. వరంగల్ ఓసిటి గ్రౌండ్ సమీపంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులను తెప్పించడం జరుగుతుంది. వరంగల్ నుండి మేడారం కు పెద్దలకు రూ.250/ పిల్లలకు రూ.150/ గా నిర్ణయించడం



జరిగింది. తెలంగాణ ప్రాంతానికి చెందిన మహిళలు, ట్రాన్స్ జెండర్లు సరియైన పత్రాలు చూపించి మహాలక్ష్మి పథకం ద్వారా ఎక్స్ ప్రెస్ బస్సుల వరకు ఉచిత ప్రయాణం చేయవచ్చు అని అధికారులు తెలిపారు. మేడారం జాతర కు వెళ్లే భక్తులకు ప్రత్యేకంగా క్యాలైన్ల ను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే నాలుగు టికెట్ కౌంటర్లు 24 గంటలు పనిచేస్తాయి. జాతరకు సుమారు 800 మందికి పైగా ఉద్యోగులు విధులు నిర్వహించనున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల కోసం చలువ పందిళ్లను ఏర్పాటు చేయడం తో పాటు త్రాగునీరు, పబ్లిక్ టాయిలెట్స్, తగు సూచనలను, సలహాలను అందించడానికి హెల్ప్ డెస్క్, ప్రత్యేక మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేశారు. ప్రయాణికులకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని భూక్యా ధరంసింగ్ డిపో మేనేజర్ హన్మకొండ తెలిపారు. మేడారం మహా జాతర తో పాటు ఆగ్రంపహాడ్ జాతరకు కూడా వరంగల్ కూరగాయల మార్కెట్ సమీపం నుంచి ప్రత్యేక బస్సులను నడపబడతాయని తెలియజేశారు.

# కాంగ్రెస్ అసమర్ధ పాలనకు ఇదే ప్రత్యక్ష ప్రతీక

**మాజీ ఎమ్మెల్యే చల్లధర్మారెడ్డి**

**టెక్స్టైల్ పార్క్160 కోట్ల వరుద కాలువల పనులకు అర్ధాంతరంగా బ్రేక్**

**గీసుగొండ జనవరి 23 ప్రభాతవార్త .**

గీసుగొండ మండలం శాయంపేట గ్రామంలో నిర్మిస్తున్న టెక్స్టైల్ పార్కులోవరద కాలువల బలోపేతానికి సంబంధించిన అత్యంత కీలకమైన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అర్ధాంతరంగా నిలిపివేయడం దురదృష్టకరమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి తీవ్రంగా విమర్శించారు. పరిశ్రమల శాఖ జీవో నెంబర్ 167 ప్రకారం రూ160.92 కోట్లకు ఆమోదం ఇచ్చి టెండర్లు పిలిచి పనులు ప్రారంభించిన తర్వాత నిలిపివేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. పరిశ్రమల భద్రత, వేలాది కార్మికుల



ఉపాధి, ప్రాంత అభివృద్ధి ని తాకట్టు పెట్టే విధంగా వ్యవహరించడం సరికాదని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి కాలువల పునర్నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమములో గీసుగొండ, సంగెం మండలాల మాజీ జెడ్పిటిసిలు పోలీస్ ధర్మారావు, గూడ సుదర్శన్ రెడ్డి ,నాయకులు చల్ల వేణుగోపాల్ రెడ్డి ,పూండ్రు జైపాల్ రెడ్డి ,బోడకుంట్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మామునూరు ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

**గ్రామంలో పెద్ద ప్రభుత్వ కార్యాలయాలు**

**మామునూరు కు ఒరిగింది ఏమి లేదు**

**విలీన గ్రామమైన అభివృద్ధి కి నోచుకొని వైనం**

**ఊరు కోసం ముందుకు వస్తున్న గ్రామ పెద్దలు**

**వరంగల్ సిటి జనవరి23 ప్రభాతవార్త**

మామునూరు మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరారు. నిజం కాలం నాటి నుండే వాణిజ్య కేంద్రంగా మామునూరు కు పేరు. నాటి నుండి నేటి వరకు ప్రధాన మంత్రులు అడుగు పెట్టిన నేల. ఆనాటి నుండే ప్రభుత్వ కార్యాలయాలకు నిలయంగా మారిన మామునూరు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని అంటున్నారు. విలీన గ్రామంగా అభివృద్ధి చెందుతుందని భావించిన కూడా అడవాశాలు గా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన మామునూరు ను మండల కేంద్రము ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు, పెద్దలు ముక్త కంఠంతో వినిపిస్తున్నారు.

**మండల కేంద్రము తోనే అభివృద్ధి**

మామునూరు ను మండల కేంద్రం గా ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరారు. ఖిలా వరంగల్ మండలం 43వ డివిజన్ మామునూరు గ్రామంలో గ్రామ పెద్దల సమక్షంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. మామునూరు



గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. గ్రామంలో పెద్ద ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న సమస్యల వలయం గా ఉందన్నారు. కనిసం గ్రామంలో ప్రజా ఆరోగ్యం కేంద్రం లేదని తెలిపారు. నిజం కాలంలో వాణిజ్య కేంద్రంగా పేరుపొందింది. ప్రధాన మంత్రులు అడుగు పెట్టిన సందర్భాలు ఉన్నాయి. ఎన్నో ఏండ్ల నుండి ప్రజలకు చెందిన వేలాది భూములను ప్రభుత్వానికి, వాటి కార్యాలయాలకు ఇవ్వడం జరిగిందన్నారు. అయిన మామునూరు కు ఏలాంటి అభివృద్ధి జరుగలేదని అన్నారు. గ్రామంలో పివి నర్సింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వ విద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం, పశు పరిశోధన కేంద్రం, వెటర్నరీ సైన్సు కళాశాల, వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల, వనరాజ కోడి పిల్లలు ఉత్పత్తి కేంద్రం, ప్రాంతీయ పశు వైద్య శిక్షణ కేంద్రం, జవహర్ నవోదయ విద్యాలయం, పోలీసు సబ్ డివిజన్ (ఏసీపీ) కార్యాలయం తో పాటు సీఐ, ఎస్ఐ కార్యాలయాలు, ఎన్ సిసి శిక్షణ కేంద్రం ఉన్నట్లు వారు వివరించారు. మామునూరు కు మాత్రం ఒరిగింది ఏమి లేదని తెలియజేశారు. తహసిల్దార్ కార్యాలయం ఏర్పాటు చేయడానికి కావలసినంత ప్రభుత్వ భూమి కూడా ఉందని వారు తెలిపారు. ప్రభుత్వం వెంటనే పరిశీలించి మామునూరు ను మండలంగా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. త్వరలోనే వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, జిల్లా మంత్రులు, జిల్లా ప్రభుత్వ అధికారుకు వినతి పత్రాలు సమర్పించన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరామిరెడ్డి, జయప్రద, జనార్ధన్రెడ్డి, నరేందర్ రెడ్డి, వెంకటలక్ష్మి త్రి, రాణి, అరుణ, బాగ్యమ్మ, ఏలిషా, విక్టోరియా, కుమారస్వామి, కిషన్రెడ్డి, సాపిరెడ్డి, ఎల్లయ్య, బిక్షపతి, యాదగరి, షణ్ముఖ రెడ్డి, దేవానందం, విజయ్, కుమారస్వామి, నాగేందర్, రవీందర్, ఎసేబు, అశీర్వాదం, సాంబయ్య, శంకర్, పాపిరెడ్డి, జమీరుద్దిన్, గణేష్, మధు, కోటేశ్వర్, నాగేష్, శ్రీనివాస్, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## బీ.ఆర్.ఎస్ వి ఎన్నికల డ్రామాలు రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉంది

**వర్ధన్నపేట సోషల్ మీడియా కన్వీనర్**

**వర్ధన్నపేట/వరంగల్ జనవరి 23ప్రభాతవార్త**



రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని వర్ధన్నపేట నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు సోషల్ మీడియ కన్వీనర్ కుల్లా యాకాంతం అన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లలో ప్రణాళిక భద్ధంగా ముందుకు వెళ్తుంటే బిఆరెస్ పార్టీ నీయకులు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే నాగరాజు వర్ధన్నపేట లోని వంద పడకల ఆసుపత్రి నిర్మాణం విషయంలో చిత్త శుద్ధితో ఉన్నాడని అన్నారు. పది సంవత్సరాల పాలనలో బిఆరెస్ దోచుకోవడం దాచుకోవడం తప్ప ఇంకా ఏం చేయలేదని హేద్దేవా చేశారు. ప్రభుత్వం స్థలంలో కార్యాలయాలు, వసతి గృహాలు నియోజకవర్గం కేంద్రంలో ఎన్ని నిర్మించారో చెప్పలన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఓర్వలేక మా ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తున్న మీ నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని హితువు పలికారు. గల్లీ లీడర్లు ఖద్దరు చొక్కాలు వేసుకుని సోషల్ మీడియా వేదికగా ఆధారం లేకుండా పిచ్చిపిచ్చి వేషాలు వేస్తే తాట తీయడానికి వెనకాడమని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## రౌడీ షీటర్ కు నగర భహిష్కరణ చేసిన సిపి

**వరంగల్ క్రైం జనవరి 23 ప్రభాతవార్త**

వరంగల్ పోలీస్ కమిషనరేట్శాంతి భద్రతల పరిరక్షణ పరిరక్షణలో మీల్స్ కాలనీకి చెందిన రౌడీషీటర్ వంచనగిరి సురేష్ !! కోతి సురేష్ ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ నుండి బహిష్కరణ చేస్తూ వరంగల్



పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. తొలిసారిగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజా శాంతి, భద్రతలకు భంగం కలిగిస్తున్న రౌడీషీటర్ పై హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం, 1348 ఫస్లి (వరంగల్ మెట్రోపాలిటన్ ఏరియా పోలీస్ చట్టం, 2015) లోని సెక్షన్ 26(1) ప్రకారం ఆరు నెలలు బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. ఈ ఉత్తర్వుల జారీ అనంతరం మీల్స్ కాలని ఇన్స్ స్పెక్టర్ రమేష్, ఎస్.ఐ మిథున్ నిందితుడు కోతి సురేష్ ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ సరిహద్దులో సీపీ జారీచేసిన ఉత్తర్వులను అందజేశారు.

## మృతుడి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం

**వరంగల్ సిటి జనవరి23 ప్రభాతవార్త**



ఇటీవల అనారోగ్య సమస్యలతో బాదపడుతు మరణించిన జన్ను చిన్న సమ్మయ్య కుటుంబాన్ని గ్రేటర్ వరంగల్ మూడవ డివిజన్ కాంగ్రెస్ సినియర్ నాయకులు జన్ను అరుణా కర్ పరామర్శించారు. అనంతరం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సహకారంతో మేరకు చిన్న సమ్మయ్య కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందచేస్తానని తెలిపారు. ఏ కష్టం వచ్చిన ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జన్ను బాబు, సుంధర్, రజిని కాంత్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**చిల్పూర్, జనవరి 23 ప్రభాతవార్త :**



రోజురోజుకు రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజలు జీవితాన్ని అర్ధాంతరంగా ముగుస్తున్నారని, అందుకు నివారణే ప్రధానమనే విషయాన్ని తెలుసుకోవాలని చిలుపూర్ ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ అన్నారు. చిలుపూర్ మండలం రాజవరం సిరి కాటన్ ఇండస్ట్రీలో శుక్రవారం జాతీయ రహదారిపై ప్రయాణికులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నవీన్‌కుమార్ మాట్లాడుతూ ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని నివారించేందుకు ప్రతీఒక్కరు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వాహనదారులు యూ టర్న్ చేసుకునే క్రమంలో రహదారి నిబంధనలను మరిచి నిర్వర్తించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలిపారు. వెనకాల వచ్చే వాహనాలతో పాటు, ఎటువైపు వెలుతున్నామో వారు వచ్చే ప్రయాణికుల వాహనాలను గమనించిన తర్వాతే యూ టర్న్ చేసుకోవాలన్నారు. ప్రమాదం జరిగేది ఒక్క సెకండ్లో జరుగుతుందని ఆ ప్రమాదం నుండి బయట పడేందుకు ప్రతీఒక్కరు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రధానంగా మద్యం సేవించి వాహనాలను నడుపుతారని వారు అజాగ్రత్తగా, అతివేగంగా నడపడంవల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల్లో తీవ్రగాయాల పాలుకావడం వల్ల ఏళ్ల తరబడి చికిత్స పొందాల్సి వస్తుందని, అదే విధంగా మరణిస్తే అతడి కుటుంబం ఎన్నో విధాలుగా నష్టపోతుందనే విషయాన్ని గుర్తించుకుని వాహనాలను నడపాలని ఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో కాటన్ ఎండస్ట్రీ యజమానులు, సిబ్బందితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని డీఎంకు వినతి



**జనగామ టౌన్, జనవరి 23 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం మన్‌సాన్‌పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని మన్‌సాన్‌పల్లి గ్రామసర్పంచ్ గిస సందీప్ ఆధ్వర్యంలో జనగామ ఆర్టిసి డిపో మేనేజర్ సింగం స్వాతిని శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్‌సాన్‌పల్లి గ్రామం నుండి చాలామంది గ్రామస్థులు ఉపాధికోసం వివిధ ప్రాంతాలకు వెళ్లుతుంటారని, అలాగే ఉన్నత చదువుకోసం వివిధ ప్రాంతాలకు విద్యార్థులు వెళ్లాల్సి ఉంటుందని, కానీ గ్రామానికి బస్సు సర్వీసు లేకపోవడం వలన చాలా ఇబ్బందులకు గురి అవుతున్నరని, ఆ ఇబ్బందులు తొలగేందుకు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పండుగ శ్రీకాంత్, గురు సత్యనారాయణ, గాడి చర్ల చంద్ర, గీస పూర్ణచంద్ ు పాల్గొన్నారు.

## టాటాఏసీ వాహనం ఢీకొని ఒకరుమృతి

**చిల్పూర్, జనవరి 23 ప్రభాతవార్త :**



రోడ్డుదాటుతుండగా టాటాఏసీ వాహనం ఢీకొని ఒకరు మృతిచెందిన సంఘటన చిల్పూర్ మండలం కరుణాపురం స్టేజీవద్ద నెలకొంది. సంఘటనకు సంబంధించిన ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు.... కరుణాపురం స్టేజీవద్ద ఒరిస్సా వలసకూలి అయిన శరత్‌మాలిక్ (45) రోడ్డుదాటుతున్న క్రమంలో హన్మకొండ నుంచి జనగామ వైపు వెళ్లే టాటాఏసీ వాహనం ఢీకొట్టగా అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సంఘటన పట్ల కేసునమోదు చేసిన మృతదేహాన్ని ఎంజిఎంకు తరలించినట్ల ఎస్ఐ తెలిపారు.

## ప్రతీపౌరుడు ఓటుహక్కును వినియోగించుకోవాలి

**తరిగొప్పుల, జనవరి 23 ప్రభాతవార్త :**




ప్రజాస్వామ్యంలో ప్రతీపౌరుడు ఓటు హక్కును వినియోగించు కోవాలని తహసీల్దారు మొగుళ్ళ మహిపాల్ రెడ్డి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవంను శుక్రవారం తరిగొప్పుల మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహంవద్ద మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు కీలక పాత్ర పోషిస్తుందని, యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకొని ఎన్నికల్లో పాల్గొనాలని ఎంఆర్ఓ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మందాడపు రామారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆంధ్రయ్య, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సర్వేయర్ శ్రీనివాస్, గ్రామపాలన అధికారులు, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ సబ్‌జూనియర్ బాడీబిల్డింగ్‌లో కొన్నె యువకుడి ప్రతిభ

**బచ్చన్నపేట, జనవరి 23 ప్రభాతవార్త :**




హైదరాబాద్ లోని శంషాబాద్‌లో శుక్రవారం జరిగిన నేషనల్ సబ్ జూనియర్ బాడీ బిల్డింగ్ పోటీల్లో కొన్నే గ్రామానికి చెందిన పాత కోటి నితిన్ కు 5వ ర్యాంకు సాదించి మంచి ప్రతిభ కనబరిచాడు. మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన పాతకోటి మల్లేశం కుమారుడు పాతకొటి నితిన్ బాడీ బిల్డింగ్‌లో నైపుణ్యం గమనించి తండ్రి ప్రోత్సాహంతో పట్టుదలతో నేషనల్ సబ్ జూనియర్ బాడీ బిల్డింగ్ పోటీల్లో 5ర్యాంకు సాధించిన పట్ల కొన్నె గ్రామసర్పంచి కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్, గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.

## తుమ్మబాల హైస్కూల్‌లో వసంతపంచమి వేడుకలు



**బచ్చన్నపేట, జనవరి 23 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం మొండికుంట స్టేజ్ వద్దగల బిషప్ తుమ్మబాల హైస్కూల్లో వసంత పంచమి పురస్కరించుకొని శ్రీ సరస్వతి మాత పూజా, చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు ఫ్రీ అడ్మిషన్ తీసుకున్నారు. ఈ అవకాశం ఈనెల 31వరకు తల్లిదండ్రులు ఉపయోగించుకోగలరని పాఠశాల హెచ్‌ఎం బాలరెడ్డి పేర్కొన్నారు. అలాగే శ్రీ పంచమి విశిష్టత గురించి చిన్నారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లోఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా ఓటర్ల దినోత్సవ ర్యాలీలు.. ప్రతిజ్ఞలు




**నర్మెట, జనవరి 23 ప్రభాతవార్త :**

జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని నర్మెట మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలలలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞలు చేయించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రామానుజాచార్యులు మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటుహక్కు కోసం తమ పేరును నమోదు చేసుకోవాలని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో కావ్య శ్రీనివాస్, డిటి కురికాల వేణు, ఎంపీ ఓ వెంకటమల్లికార్జున్, సత్యవాణి, నర్మెట సర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్, కార్యదర్శి కందకట్ల శ్రీధర్, ఎస్ఏలు కలాటి యాదయ్య, రఘు, ఏఈఓ జగదీష్, కార్యాలయాల సిబ్బంది ఐలయ్య, అబ్బయ్య, ఆశాలు అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## జిల్లాకేంద్రంలో అభివృద్ధి పనుల ప్రారంభం



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) జనగామ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, స్థానిక శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి తో కలిసి పలుఅభివృద్ధి పనులను ప్రారంభించారు. జనగామ బైపాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన ఫౌంటెన్ శిల్పాలను, అలాగే బస్టాండ్ చౌరస్తా జంక్షన్ వద్ద ఉన్న సూర్య నమస్కారాల శిల్పాలను ఆవిష్కరించిన అనంతరం బతుకమ్మ కుంటలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను, మరమ్మతులు, పునరుద్ధరణ పనులు పూర్తయిన ఆర్ అండ్ బి బంగ్లాను, వెజ్ నాన్ వెజ్ మార్కెట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డీవో గోపిరాం, జడ్పీ సీఈఓ మాధురి షా, మున్సిపల్, ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్ తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## వనితా టీ, స్నాక్స్‌స్టాల్‌ను ప్రారంభించిన కలెక్టర్



**జనగామ టౌన్, జనవరి 23 ప్రభాతవార్త :**

మెప్మా, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో పట్టణంలోని బతుకమ్మ కుంటలో ఏర్పాటు చేసిన వనితా టీ, స్నాక్స్ స్టాల్ లని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్క్‌కి వచ్చే ప్రజలకు, చిన్నారులకు రుచికరమైన టీ ని, పౌష్టికాహారపు చిరు తిళ్లను అమ్మాలని సూచించారు. రుచికరంతో పాటు టీ స్టాల్స్ ఎప్పుడు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

## బాల్యంలోనే వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేయాలి

**జనగామ కల్చరల్, జనవరి 23 ప్రభాతవార్త :**



వసంత పంచమి సందర్భంగా జిల్లా కేంద్రంలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో ఘనంగా ఏర్పాటు చేసిన సరస్వతీ పూజ, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొని బాల్యంలోనే వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేయాలని సందేశాన్నిచ్చారు. పాఠశాల డైరెక్టర్ మోతే సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ఎనగందుల బిక్షపతి, కార్యదర్శి మోహనకృష్ణ భార్గవ, పట్టణ అధ్యక్షులు అంబటి బాలరాజు, సహ కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్ అతిథులుగా పాల్గొని విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బిక్షపతి మాట్లాడుతూ సరస్వతీ మాత కృపతో విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటలో సాగాలని కాంక్షించారు. సమాజంలో చైతన్యం, విద్యార్థుల్లో మానసిక వికాసంకోసం నూతన ఒరవడిలో విద్యను అందిస్తున్న పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ముఖ్యవక్తగా మోహనకృష్ణ మాట్లాడుతూ అక్షరానికి ఆదిదేవత, ప్రణవ స్వరూపిణి, విద్యను జ్ఞానాన్ని ప్రసాదించే వాగ్గేవీ, కరుణామృత పరాశక్తి, సరస్వతీమాత అనుగ్రహం విద్యార్థులకు ఎల్లవేళలా కలగాలని ఆశీర్వదించారు.

# చదువు సారెడు...దూరం బారెడు




## గ్రామంలో బడి లేదు సుదూరం వెళ్లి చదువుకోవాల్సిందేనా ఇది శంషాబాద్ గ్రామ విద్యార్థుల పరిస్థితి





నల్లబెల్లి, జనవరి 23, ప్రభాతవార్త

చిన్న నాడు స్నేహితులతో మాట్లాడేటప్పుడు పెద్దలు చెప్పిన సామెత గుర్తు చేసే విధంగా చదువు సారడు బలపాలు దోసడు అనే చందాగా ఈ గ్రామ విద్యార్థుల పరిస్థితి కనిపిస్తుంది అందుకే చదువు సారడు.. దూరం బారెడు అనే చందాగా. ఈ గ్రామ విద్యార్థులు విద్యను అభ్యసించాలంటే సుమారు నాలుగు కిలోమీటర్ల దూరం కాలునడకన వెళ్లి విద్యను అభ్యసించే దుస్థితి నెలకొన్న సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గోవిందాపూర్ శివారు శంషాబాద్ గ్రామంలో చోటు చేసుకుంది. శంషాబాద్ గ్రామం నుండి సమీప గ్రామమైన కన్నరావుపేట ప్రభుత్వ పాఠశాలకు సుమారు నాలుగు కిలోమీటర్ల దూరం ఉన్నప్పటికీ ఈ గ్రామ విద్యార్థులు విద్యను అభ్యసించాలంటే కాలు నడకన ఇంత దూరం వెళ్లి విద్యను అభ్యసించాల్సిందే దీంతో విద్యార్థులు పుస్తకాల మోత తో పాటు రోజూ ఎనిమిదిన్నర కిలోమీటర్లు నడవాలనిసిన పరిస్థితిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శంషాబాద్ గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాల కొంతకాలం క్రితం మూతపడడంతో ఈ గ్రామంలోని విద్యార్థులు కొంతమంది ప్రైవేట్ పాఠశాలలకు బస్సుల్లో వెళ్లడం మిగతా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివేందుకు కన్నారావుపేట గ్రామానికి కాలు నడకన వెళ్లడం లాంటి పరిస్థితి నెలకొంది. ఇలా కొన్ని సంవత్సరాలుగా నడుస్తున్నటువంటి ఈ తంతుకు ముగింపు పలికేదిన్నడు మా గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను నడిపించేది ఎన్నడూ అంటూ గ్రామస్తులు వాపోతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత విద్యాశాఖ ఉన్నతాధికారులకు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకునే నాధుడు కరువయ్యాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క ఈ గ్రామం నుండి రవాణా సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు వర్షాకాలంలో సైతం కాలు నడకన కన్నారావుపేట గ్రామ ప్రభుత్వ పాఠశాలకు విద్యను అభ్యసించడానికి రావాల్సిందే ఇప్పటికైనా సంబంధిత విద్యాశాఖ ఉన్నతాధికారులు ఈ సమస్య పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టి శంషాబాద్ గ్రామంలోని మూతపడి ఉన్న ప్రభుత్వ పాఠశాలను వెంటనే తెరిపించి ఆ గ్రామంలోనే విద్యార్థులు విద్యను అభ్యసించే విధంగా ఉపాధ్యాయులను అందుబాటులో ఉంచాలని గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## వసంత పంచమి వేడుకలు

నర్సంపేట, జనవరి 23, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో ఆలయ సేవ చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ ఆదేశాల మేరకు ఆలయ కమిటీ అధ్యక్షులు సైఫా సురేష్, కోశాధికారి దొడ్డ రవీందర్, సరస్వతి మాతకి వసంత పంచమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతి మాత విగ్రహానికి ఆలయ అర్చకులు, శివ అంకిత్ పూజ నిర్వహణలో పాలు, పెరుగు, తేనె, నెయ్యి పలు రకాల పండ్లు పంచామృతంచే అభిషేక పూజలు నిర్వహించారు.ఆలయం నుండి పలు రకాల పుష్పాలు నూతన వస్త్రాలచే భక్తులు తీసుకువచ్చిన నూతన వస్త్రాలు రాత పుస్తకాలు కలములు విద్యార్థులు అలంకరించగా చదువుల తల్లి సరస్వతికి ఘనంగా పూజలు చేసి నైవేద్యం సమర్పించగా భక్తులకు ప్రసాద వితరణ చేయగా పలు గ్రామాల భక్తులు తల్లిదండ్రులు కుటుంబ సమేతంగా పాల్గొని తమ పిల్లలకు తొలుత అక్షర విద్యాభ్యాసం ప్రారంభ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సైఫా సురేష్, దొడ్డ రవీందర్, చింతల నిరంజన్ , మల్యాల రాజు, దొడ్డ మనోహర్, రమేష్, సర్వేశం, ఆలయ కమిటీ బృందం, మేనేజర్ దేశి, రాము, పలు గ్రామాల భక్తులు పాఠశాలల కళాశాల విద్యార్థిని విద్యార్థులు.

## ప్రతి పౌరుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట, జనవరి 23, ప్రభాతవా ం



ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో భారత ఎన్నికల సంఘం, కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ సూచనల మేరకు, రాబోయే జనవరి 25 – జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని దృష్టిలో పెట్టుకొని, శుక్రవారం ఎన్నికల ప్రతిజ్ఞ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని, భారత రాజ్యాంగ విలువలకు కట్టుబడి, కుల, మత, లింగ భేదాలు లేకుండా స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని ఎన్నికల ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాధాన్యతపై యువతలో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

# బాలాజీలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

నర్సంపేట, జనవరి 23, ప్రభాతవార్త



బాలాజీ విద్యాసంస్థల్లో ఒకటైన బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ పాఠశాల, అక్షర పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. బాలాజీ విద్యాసంస్థల్లో నెలకొని ఉన్న శ్రీ సరస్వతి దేవి ఆలయంలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలలో బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ వనజ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సరస్వతి దేవి యొక్క విశిష్టతను తెలియజేశారు. సకల విద్యా స్వరూపిణి సరస్వతి దేవి అని సరస్వతి దేవి కృపా కటాక్షములు మీ అందరిపై ఉండాలని కోరుకుంటున్నాను. అని చి న్నా ర ం ల క ం అక్షరాభ్యాసం చేసి ఓంకా రాన్ని దిద్దించారు. తదుపరి విద్యా ర్థులందరూ పుస్తకా లను ,కళము లను అమ్మవారి పాదాల దగ్గర పెట్టి పూజిం చారు. ఈ కార్యక్రమంలో విద్యా లయాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం , విద్యార్థుల తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు వరప్రదాయిని కళ్యాణ లక్ష్మి పథకం



నర్సంపేట, జనవరి 23, ప్రభాతవార్త

ప్రజా ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో సిటిజెన్ క్లబ్ లో 7 మండలానికి సంబంధించిన 305 మంది లబ్ధిదారులకు రూ. 3 కోట్ల 5 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మీ ,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందని తెలిపారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా అర్హులు ఎటువంటి దళారులకు నమ్మవద్దని తెలిపారు.పెళ్లి చేసిన ఇంటికి ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వ నిర్ణయమని చెప్పారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,వైస్ చైర్మన్ హరిబాబు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి పర్వదిన వేడుకలు



నల్లబెల్లి, జనవరి 23, ప్రభాతవార్త

వసంత పంచమి పర్వదినం సందర్భంగా నల్లబెల్లి మండల కేంద్రంలోని శుక్రవారం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో దేవతామూర్తులు. ఉత్సవమూర్తులు ప్రత్యేక పూజలు అందుకున్నారు. వేకువ జాము నుండి భక్తులు శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహాగణపతి కుమారస్వామి జంట నాగేంద్ర స్వామి సాయినాథ్ ఆంజనేయస్వామి తులసీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందీశ్వరుని ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చేలా దేవాలయ అర్చకులు పెండోట మురళీ మోహనా చారి ఏర్పాటు చేశారు. అనంతరం ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులతో పాటు పరిసర గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## లింగగిరి లో గర్భకోశ వ్యాధుల చికత్స శిబిరం

చెన్నారావుపేట, జనవరి 23, ప్రభాతవా ర్త

మండలంలోని లింగగిరి గ్రామంలో శుక్రవారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత కుమారస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ యన్ హరీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నందున రైతులు వినియోగించుకోవాలన్నారు. పోషక విలువలు పెంచే పశుగ్రాసాలు, మినరల్ మిక్సర్ ను తమ పశువులకు పెట్టాలని సూచించారు శిబిరంలోవచ్చిన పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రియాంక, నరేష్, వీ.ఏ.కృష్ణవేణి, గోపాలమిత్ర, సూపర్వైజర్ యం.డి.జహంగీర్, గోపాలమిత్రులు, బింగి లక్ష్మీనారాయణ, కళ్లేపు.ప్రసాద్.రమేష్, బి.మధుకర్, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**భూపాలపల్లి ఎమ్మెల్యే**

**గండ్ర సత్యనారాయణ రావు**

**భూపాలపల్లి, జనవరి 23, ప్రభాతవార్త**

మహిళల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. భూపాలపల్లి పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీ, కాశీంపల్లి లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి హాజరై, మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా, కారల్ మార్క్స్ కాలనీలో హనుమాన్ దేవాలయ నిర్మాణ పనులకు మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మహిళలకు నాణ్యమైన చీరలను అందిస్తూ, వారి గౌరవాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. మహిళల సంక్షేమం,



సాధికారతే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ పేదల అభ్యున్నతికోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి, దేశ అభివృద్ధికి బలమైన పునాది వేశారని గుర్తు చేశారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటు రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**గొర్లవీడులో ప్రధాన మంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ్ యోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో పీఎం అజయ్(ప్రధాన మంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ్ యోజన పథకం)ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఎస్సీ రైతులకు వ్యవసాయ భూముల్లో నీటి వనరుల కొరకు బోర్ వెల్ ను టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ పథకం కింద నియోజకవర్గం లో మొత్తం 19 బోర్ వెల్ లను వేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

**రూ.59,50,000 విలువైన చేనేత రుణ మాఫీ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.**

మంజూరునగర్లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని చేనేత కార్మికులకు వ్యక్తిగత రుణమాఫీ కింద రూ.59,50,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చేనేత రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటిదని, కార్మికుల జీవనోపాధి భద్రత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రుణభారం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న చేనేత కార్మికులకు రుణమాఫీ ఒక పెద్ద ఊరటగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, భవిష్యత్తులో కూడా చేనేత కార్మికుల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.




## లారీ ఢీకొని దూదేకులపల్లి వ్యక్తి మృతి

**భూపాలపల్లి రూరల్, జనవరి 23, ప్రభాతవార్త:**



భూపాలపల్లి ప్రధాన జాతీయ రహదారి మల్లంపల్లి క్రాస్ వద్ద శుక్రవారం సాయంత్రం 6 గంటలకు టు వీలర్ పై వెళ్తున్న దూదేకులపల్లి గ్రామానికి చెందిన గుత్తి కోయ పూణేము చుక్కయ్య (35) ను లారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు.. విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎస్సై సాంబమూర్తి ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వంద పడకల మార్చురీ కి తరలించారు.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు పని నిమిత్తం భూపాలపల్లికి వచ్చి తన టు వీలర్ పై ఇంటికి వెళుతుండగా కాటారం నుండి భూపాలపల్లి వైపు వస్తున్న లారీ ఢీకొని మృతి చెందాడని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుంటామని ఎస్ఐ తెలిపారు.. మృతుడికి భార్య నలుగురు పిల్లలు ఉన్నట్లు సమాచారం..

# దాతల దాతృత్వం పాఠశాలకు క్రీడా దుస్తుల, టీవీల పంపిణీ

**చిట్యాల, జనవరి 23 ప్రభాతవార్త:**

మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏకరూప క్రీడా దుస్తులు, పాఠశాలకు రెండు టీవీలను శుక్రవారం సర్పంచ్ పాశం పుష్పలత కుమార్, ఉప సర్పంచ్ భిక్షనూరి సుదర్శన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. దుస్తులను, పాలడుగు కౌసల్య, మాలతి, కొత్తపల్లి ఉపాధ్యాయురాలు గొట్టం శ్రీదేవి లు బహుకరించారు. పాఠశాలకు రెండు టీవీలను ఎన్ఆర్ఐలు ఎన్ అనిత, టి సరిత



బహుకరించగా, ఇన్వర్టర్ ను బొమ్మన వేణి వేణు, అరుణలు బహుకరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి నాగరాజు, ఉపాధ్యాయులు, అంగన్ వాడి టీచర్లు విద్యార్థులు, పాల్గొన్నారు.

## నేడు వ్యవసాయ శాఖ మంత్రి రాక

**మొగుళ్లపల్లి, జనవరి23, ప్రభాత వార్త:**

మండలంలోని చింతలపల్లి మరియు పాత ఇస్సిపేట్ గ్రామాలలో 10 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న గిడ్డంగిలను మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మరియు స్థానిక శాసనసభ సభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు తేది 24.01.2026 శనివారం రోజున వస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అకుతోట కుమారస్వామి తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శంగా నైన్ పాక ప్రాథమిక పాఠశాల

**సర్పంచ్ నక్క భాస్కర్**

**దాత సహకారంతో 120 మంది**

**విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ**

**శాస్త్రీయ పరిజ్ఞానం కోసం విహారయాత్రలు**

**డిజిటల్ తరగతుల ఏర్పాటు**

**దాతకు, నూతన**

**పాలకవర్గానికి ఘన సన్మానం**

**జిల్లా అధికారుల ప్రశంసలు**

**అందుకుంటున్న పాఠశాల**

**ప్రోత్సాహం అందిస్తే మరింత ముందుకు**

**చిట్యాల, జనవరి 23 ప్రభాతవార్త :**

మండలంలోని నైన్ పాక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తుందని గ్రామ సర్పంచ్ నక్క భాస్కర్, పాలకవర్గం తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తమ పదవి కాలంలో పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి ఎల్లవేళలా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ మేరకు పాఠశాల



ప్రధానోపాధ్యాయుడు పాముకుంట్ల తిరుపతయ్య అధ్యక్షతన శుక్రవారం ఏకరూప క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎక్కడ లేని విధంగా పాఠశాలలో 120 మంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులకు ఏకరూప క్రీడా దుస్తులను బహుకరించేందుకు భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు గొట్టం శ్రీదేవి తమ బంధువుల సహకారంతో ఏకరూప క్రీడా దుస్తులను బహుకరించారు. రూ 40 వేల విలువగల దుస్తులను ఆమె విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతమైన నైన్ పాక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కు దుస్తులు పంపిణీ చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని సర్పంచ్ నక్క భాస్కర్, ప్రధానోపాధ్యాయుడు పాముకుంట్ల తిరుపతయ్య, ఉపాధ్యాయ బృందం, గ్రామపంచాయతీ పాలకవర్గం అన్నారు. నిరుపేద విద్యార్థులపై ఆమెకున్న మమకారానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దాత ఉపాధ్యాయురాలు గొట్టం శ్రీదేవిని, సర్పంచ్ నక్క భాస్కర్, ఉప సర్పంచ్ రాములు, పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇది ఇలా ఉండగా, జూన్ ఆరంభంలో ప్రధానోపాధ్యాయుడు పాముకుంట తిరుపతయ్య, ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థుల కోసం డిజిటల్ తరగతులను ఏర్పాటుచేసి , డి ఈ ఓ తో లాంఛనంగా ప్రారంభించారు. శాస్త్రీయ విజ్ఞానం కోసం , విద్యార్థులకు మరింత విజ్ఞానాన్ని అందించేందుకు గత ఏడాది అక్టోబర్ 10న సుమారు 40 మంది విద్యార్థులతో విహారయాత్రకు తీసుకెళ్లి చారిత్రాత్మక ప్రదేశాలను సందర్శించి అబ్బురపరిచారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు అనేక విద్యాభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్న పాఠశాలపై జిల్లా అధికారులు ప్రశంసలు కురిపించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. విద్యతోపాటు , సామాజిక సంబంధాలు , జిల్లా, మండల అధికారుల సఖ్యతను ఆకలింపు చేసుకుని, పాఠశాల విద్యాభివృద్ధి కోసం ప్రధానోపాధ్యాయుడు పాముకుంట్ల తిరుపతయ్య, ఉపాధ్యాయ బృందం కృషి చేస్తున్నారని గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయ బృందం సహకారంతో పాఠశాలలో విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్య పేర్కొన్నారు . జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా పాఠశాలలో నిర్వహించే క్రీడలకు బహుమతులను అందిస్తామని సర్పంచ్ నక్క భాస్కర్ తో పాటు పాలకవర్గం ముందుకు వచ్చారు . వచ్చిందే తడవుగా రూ 5 వేల నగదును అందజేశారు. దాత గొట్టం శ్రీదేవి బహుకరించిన ఏకరూప క్రీడా దుస్తులతో పాఠశాల అంతా పండగ వాతావరణం సంతరించుకుంది. సమావేశంలో ఉప సర్పంచ్ గడ్డి రాములు, వార్డు సభ్యులు ఎర్రబెల్లి సుధాకర్, మేకల సతీష్, ఉయ్యాల రఘుపతి, బిక్షపతి, రాము, ఉపాధ్యాయులు గవాస్కర్, ఇ క్రమ్, శ్యాంసుందర్, సదానందం, హసీనా విద్యార్థులు పాల్గొన్నారు.



# బయ్యారంను నియోజకవర్గం చేయాలి

**-జిల్లా మాజీ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు**

బయ్యారం,జనవరి23,ప్రభాతవార్త:



బయ్యారం మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా చేయాలని మహబూబాబాద్ జిల్లా మాజీ మాజీ జెడ్పి చైర్‌పర్సన్ ఆంగోతు బిందు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని కోదండరామ ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ సాధన సమితి కన్వీనర్ బానోత్ చందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గార్ల, బయ్యారం,గంగారం,కొత్తగూడ మండలాలను కలుపుతూ బయ్యారం మండల కేంద్రాన్ని నియోజకవర్గంగా ఏర్పాటు చేయడం ద్వారా అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. సమీప భవిష్యత్తులో పునర్విభజన జరిగితే బయ్యారాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెఏసి సాధన కమిటీ సభ్యులు,మాజీ పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి గుగులోతు కిషన్‌నాయక్, మాజీ ఎంపీటీసీ గుగులోతు కిషన్‌నాయక్, మాజీ ఎంపీటీసీ సనప సోమేష్, ఎనుగుల ఐలయ్య, తుమ్మల శ్రీనివాస్, మండలంలోని గ్రామ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. అనంతరం జెఏసి నాయకులు మండల తహశీల్దార్ నాగరాజుకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ ఏర్పాటుకు సహకరించాలని నాయకులు కోరారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## కంబాలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్‌కు అంతరాయం

బయ్యారం,జనవరి23,ప్రభాతవార్త:



కంబాలపల్లి సబ్‌స్టేషన్‌లో కొత్తగా 8ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం కారణంగా శనివారం ఉదయం 8గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు కంబాలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సుమన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## జి రామ్ జి ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలి

గార్ల,జనవరి23,ప్రభాతవార్త:




పాత చట్టాన్ని అమలు చేస్తూ జీరాంజి ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ జిల్లా సహాయ కార్యదర్శి సక్రు డిమాండ్ చేశారు. అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎంపిడిఓ మంగమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం గతంలో ఉన్న ఉపాధిహామి చట్టాన్ని రద్దుచేసి జిరాంజి ఉపాధి చట్టాన్ని తీసుకరావడం ఉపాధి కూలీలను మోసం చేయడమే అన్నారు. విత్తన చట్ట సవరణ బిల్లు 20, 25కేంద్ర విద్యుత్ బబిల్లును మోడీ ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరభద్రం, మానియా, భద్రయ్య, వీరన్న, శ్రీరాములు, పాండు, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక డంప్ వేలంపాట

గార్ల,జనవరి23,ప్రభాతవార్త:



మండలకేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక డంప్ చేసిన 35ట్రాక్టర్ ట్రిప్పులు సీజ్ చేసిన ఇసుకకు శుక్రవారం తహశీల్దారు శారథ సమక్షంలో వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో మండలంలోని శేరిపురంకు చెందిన గుగులోతు కిషన్ అనే వ్యక్తి ముందుగా రెవెన్యూ శాఖకు రూ.5వేలు డిపాజిట్ కట్టడం జరిగిందని, డంప్‌లో ఉన్న ఇసుకను బట్టి ఒక్క ట్రాక్టర్ ట్రిప్పుకు 1800చొప్పున చెల్లించాలని రెవెన్యూ అధికారుల సమక్షంలో నిర్ణయించారు. ఆర్ఐ-1 బి.రామకృష్ణ, ఆర్.ఐ-2 స్వప్న, సిబ్బంది శ్రీరామ్, పంచాయతీ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

**-ఐదుగురిపై కేసు నమోదు**

**-ఎక్సైజ్ ఎస్సై మౌనిక**

బయ్యారం,జనవరి23,ప్రభాతవార్త:



మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల బయ్యారం మండలంలోని రామచంద్రపురం, కొత్తతండా, పికిలితండాలలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఐదుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి పది లీటర్ల గుడుంబా స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసి తదుపరి వారిని బయ్యారం తహశీల్దారు నాగరాజు ఎదుట బైండోవర్ చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై మౌనిక, ట్రైనీ ఎక్సైజ్ ఎస్సై షరీఫ్, హెడ్‌కానిస్టేబుల్ మధు, కానిస్టేబుల్ రాజు పాల్గొన్నారు.

## ఆటల పోటీలను ప్రారంభించిన బయ్యారం సర్పంచ్

బయ్యారం,జనవరి23,ప్రభాతవార్త:



బయ్యారం సిపిఎస్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించి ఆటల పోటీలను బయ్యారం మేజర్ గ్రామ సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్, ఉపసర్పంచ్ ఎనుగుల ఉమతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం బాలునాయక్, ఉపాద్యాయ బృందం సంధ్యారాణి, భద్రునాయక్, రూప్లనాయక్, సునిల్, రామకృష్ణలు సర్పంచ్, ఉపసర్పంచ్‌లను ఘనంగా సత్కరించారు.

## ఓటుహక్కు వినియోగంపై ప్రజల్లో చైతన్యం కలిగించాలి

**-తహశీల్దారు నాగరాజు**

బయ్యారం,జనవరి23,ప్రభాతవార్త:



ఓటుహక్కు వినియోగంపై ప్రజల్లో చైతన్యం కలిగించాలని తహశీల్దారు నాగరాజు అన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని తహశీల్దారు కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించారు.ఈ సందర్భంగా తహశీల్దారు నాగరాజు మాట్లాడుతూ నా దేశం-నా ఓటు అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎంఈఓ దేవేంద్రచారి, ఆర్.ఐలు సందీప్, ఉపేందర్, బిఎల్ఓలు, జిపిఓలు, కళాశాల ప్రిన్సిపల్, అద్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన వార్డు సభ్యుడు చీమల కృష్ణ

బయ్యారం,జనవరి23,ప్రభాతవార్త:



భారత ప్రధాని నరేంద్రమోడీ పాలనకు ఆకర్షితులై నామలపాడు కాంగ్రెస్ పార్టీకిచెందిన 5వ వార్డు సభ్యులు చీమల కృష్ణ శుక్రవారం బీజేపీ మండల కార్యదర్శులు తుమ్మల శ్రీనివాస్, ఊకే రామ్మూర్తి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులగెలుపు కోసం కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడపు జై, దాసరి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారామచంద్రస్వామి పుష్పాభిషేకం

**-శ్రీరామ నామస్మరణలతో మార్మోగిన ఆలయం**

గార్ల,జనవరి23,ప్రభాతవార్త:



మండలంలోని సీతంపేట గ్రామ రామాలయంలో 23వ వార్షికోత్స వాన్ని పురస్కరించుకొని శుక్రవారం శ్రీ సీతారామచంద్ర స్వామికి వైభవంగా పుష్పాభిషేకం నిర్వహించారు. ముందుగా ఆలయంలో అర్చకులు తిరునగిరి యాదగిరి స్వామివారికి వేదమంత్రోఛరణల నడుమ పంచామృతాలతో అభిషేకం చేసి పట్టువస్త్రాలు సమర్పించి వివిధ రకాల పూలు, గజమాలతో ఘనంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి పూజా మండపంలోకి వేంపుచేశారు. ఈ సందర్భంగా తీరొక్క పూలతో వేదమంత్రోఛరణల మద్య కన్నుల పండుగగా స్వామివారికి పుష్పాభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ సేల్ పాయింట్ ప్రారంభం

నెల్లికుదురు,జనవరి 22,ప్రభాత వా

మండలంలోని ఆలేరు ఇండియన్ పెట్రోల్ బంక్ పక్కన నూతనంగా



పిఏసిఎస్ శ్రీరామగిరి ఆలేరు ఫెర్టిలైజర్ సేల్ పాయింట్ స్థానిక సర్పంచ్ నాయిని పద్మ సత్యపాల్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామగిరి సొసైటీ పర్సన్ ఇన్చార్జి రీ రమేష్ , ఏఈఓ మణికంఠ,తొర్రూర్ ఎఎంసి మార్కెట్ డైరెక్టర్ కాలేరు మల్లేశం హేమలతండా సర్పంచ్, ఉప సర్పంచ్ నరసింహా గూడెం నర్సింహా నాయక్ ప్రజాప్రతినిధులు ఆలేరు గ్రామ రైతులు శ్రీరామగిరి సొసైటీ సీఈఓ కత్తుల వెంకన్న, సిబ్బంది గండి వెంకన్న,శ్రీర్నా రంజిత్, మాల్సూర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

తొర్రూరు జనవరి 23 ప్రభాతవా

స్థానిక మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రవేశాల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పసునూరి వనజ



తెలిపారు. డివిజన్ కేంద్రంలోని మైనారిటీ పాఠశాలలో గురువారం సాయంత్రం వాల్ పోస్టర్లను ఆవిష్కరించి, ప్రవేశాల వివరాలను ప్రిన్సిపాల్ వనజ వెల్లడించారు. ఐదోతరగతి, ఇంటర్మీడియట్ ఫస్టియర్ తో పాటు 6, 7, 8 తరగతుల్లో బ్యాక్ లాగ్ ఖాళీలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఐదవ తరగతిలో మొత్తం 80 సీట్లకు గాను 51 సీట్లు మైనారిటీ విద్యార్థులకు కేటాయిస్తామన్నారు. ఇంటర్ ఫస్టియర్ లో ఎంపీసీ బైపీసీ కోర్సులలో 58 సీట్లు మైనారిటీ విద్యార్థులకు కేటాయిస్తున్నామన్నారు. హెచ్ టి టి పి ఎస్://టీ జీ జి ఎం ఆర్ ఈ ఎల్ ఎస్ తెలంగాణ సి జి జి గౌట్ ఇన్, సైట్ ద్వారా దరఖాస్తు చేయాలని, దరఖాస్తు గడువు ఫిబ్రవరి 28తో ముగుస్తుందని వెల్లడించారు. మైనార్టీ విద్యార్థులకు తొలుత దరఖాస్తు చేసిన వారికి ప్రాధాన్యం ఉంటుందని, మైనార్టీయేతర విద్యార్థులకు లక్కీడిప్ ద్వారా సీట్లు కేటాయిస్తామన్నారు. ఖాళీల ఎంపిక ఏప్రిల్ 24 గురించి 30 వరకు ఉంటుందని తెలిపారు.

## ఆరోగ్యం పై దృష్టి సారించాలి

తొర్రూరు జనవరి 23 ప్రభాతవా

ప్రతి ఒక్కరు దృష్టి సారించి,ఆరోగ్యాలను కాపాడుకోవాలని మాజీ కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్,కాంగ్రెస్ నాయకుడు తూనం శ్రావణ్ కుమార్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని 2వ వార్డులో మాజీ కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్,తూనం శ్రావణ్ కుమార్ ల ఆధ్వర్యంలో వరంగల్ అజర ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. హాస్పిటల్ వైద్యులు డాక్టర్ భరత్, డాక్టర్ మోనిషా లు షుగర్,బరువు, హిమోగ్లోబిన్, బీపీ, మరియు సాధారణ ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి,ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో ఆరోగ్యం పై దృష్టి సారించాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని తెలిపారు. ఆహార నియమాలు పాటించాలని,ఆరోగ్యమే అసలైన సంపదని,సమాజానికి ఆదర్శంగా నిలవాలంటే శారీరక,మానసిక ఆరోగ్యం కలిగి ఉండాలని అన్నారు. మితాహారం,వ్యాయామంతో శరీరం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో ఉండాలని, ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని,మంచి ఆరోగ్యానికి ఆహార అలవాట్లే ప్రధానమని,ఆహార అలవాట్లు,ప్రతి రోజు వ్యాయామం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. డాక్టర్లు ప్రజలకు ఆరోగ్య రక్షణకు సంబంధించిన సలహాలు ఇవ్వడమే కాకుండా సమతుల్య ఆహారం తీసుకోవడం,వ్యాయామం చేయడం,శుభ్రమైన నీరు త్రాగడం వంటి అలవాట్లను అలవరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అజర హాస్పిటల్ సీనియర్ మార్కెటింగ్ ఏరియా మేనేజర్ తరాల సందీప్,కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి బిక్షం గౌడ్,తూర్పాటి రాంబాబు,చంటి,షబీర్ తదితరులు పాల్గొన్నారు.



## విజ్ఞాన్ హైస్కూల్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

ఇనుగుర్తి, జనవరి 23, ప్రభాతవార్త:

మాఘశుద్ధ పంచమి శుక్రవారం వసంత పంచమి పురస్కరించుకుని మండల కేంద్రం ఇనుగుర్తిలోని విజ్ఞాన్ హైస్కూల్లో చిన్నారులకు



సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ముందుగా చదువులతల్లి సరస్వతి దేవికి బ్రాహ్మణోత్తమునిచే ప్రిన్సిపాల్ గంజి అర్చన రెడ్డి స్కూల్ టీచర్స్ తో కలిసి పూజలు చేయించారు. అనంతరం చిన్నారులకు విద్యాభ్యాస శ్రీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. చదువంటే భయం కాదు మీ భవిష్యత్తుకు మార్గం చూపే వెలుగు అని చెప్పారు. విజ్ఞాన్ హైస్కూల్లో ప్లేవే పద్ధతిలో బోధించడం వల్ల విద్యార్థులు సులబంగా, ఉత్సాహంగా, కచ్చితత్వంతో నేర్చుకుంటున్నారని అందుకే తల్లిదండ్రులు విద్యార్థులు ఆకర్షించబడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ : ఎస్సై కరుణాకర్

ఇనుగుర్తి, జనవరి 23,ప్రభాతవా

బ్రిటిషర్లను గడగడలాడించిన నేతాజీ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎస్సై గంగారపు కరుణాకర్ శుక్రవారం గ్రామ సర్పంచి తమ్మడపల్లి కుమార్, సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న తదితరులతో కలిసి నేతాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ చరిత్రలో చంద్రబోస్ అసాధారణ పోరాట యోధుడని కొనియాడారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. స్వతహాగా ఆర్మీ ని ఏర్పాటు చేసి పరాయి దేశస్తులపై పోరాటం చేసిన ధీరుడు నేతాజీ అని స్మరించుకున్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు వేముల శ్రీనువాస్ గౌడ్, చిన్నాల పరశురాములు, నదునూరి ప్రశాంత్ దిశ సభ్యులు గుజ్జునూరి బాబురావు వివిధ పార్టీల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు కూరెల్లి సతీష్, గండు నాగన్న గౌడ్, గంజి రాజేందర్ రెడ్డి, చిన్నాల కట్టయ్య యాదవ్, గుండ్రపల్లి శ్రీనివాస్, పప్పుల వెంకన్న(టీచర్)డా. వెంకటేశ్వర్లు, బూర రజిని, దుంపల సందీప్, గుండ్రపల్లి శ్రీనివాస్, చైతన్య, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## ఆర్ట్స్ కళాశాలలో అకాడమిక్ కౌన్సిల్ సమావేశం

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 23 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం అకాడమిక్ కౌన్సిల్ సమావేశం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి విద్యా మండలి సభ్యులు ప్రొఫెసర్ జగన్నాథ స్వామి, ప్రొఫెసర్ విజయ్ చందర్, ప్రొఫెసర్ సురేష్ లాల్, ప్రొఫెసర్ మల్లారెడ్డి, ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్, డాక్టర్ జ్యోతిర్మహి,



ప్రొఫెసర్ నరసింహ చారి , వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ హాజరుకాగా, కళాశాలలోని వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మొత్తం 12ముఖ్య అంశాలపై సుదీర్ఘంగా చర్చించి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ముఖ్యంగా 2025-26 డిగ్రీ వార్షిక విద్యా క్యాలెండర్, 2024-25 డిగ్రీ కోర్సుల పరీక్షల ఫలితాలు, 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన నూతన పాఠ్య ప్రణాళికలపై విస్తృతంగా చర్చ జరిగింది. తెలంగాణ ఉన్నత విద్యా మండలి రూపొందించిన మూల్యాంకన గ్రేడింగ్ విధానం అమలు, బోధన రంగం, పరిశోధన రంగాల్లో నూతన ప్రణాళికలు, జాతీయ నూతన విద్యా విధానం అమలుపై సభ్యులు సమీక్ష నిర్వహించారు. డిగ్రీ అడ్మిషన్లు 2024-25, 2025-26 విద్యా సంవత్సరాలకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు, 2020 నుంచి 2024 వరకు ఉన్న ఉన్నత విద్యా గణాంక నివేదికపై విశ్లేషణ, స్వయం అభ్యాస డిజిటల్ కోర్సుల అభివృద్ధి, పరిశోధన నూతన ఆవిష్కరణల కేంద్రం ఏర్పాటు, వివిధ పరిశ్రమలతో కళాశాల అవగాహన ఒప్పందాలు, కొత్త సర్టిఫికెట్ కోర్సుల ప్రారంభం, డిగ్రీ కోర్సులలో తెలుగు భాషా బోధన బలోపేతం వంటి అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 23 ప్రభాతవార్త :

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా బోటనీ డిపార్ట్మెంట్ సెమినార్ హాల్లో సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రావుల కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కిరణ్, నిమ్మల రాజేష్, జ్ఞానేశ్వర్, పనింద్ర, ఎ. రాజ్ కుమార్, సాయి, ప్రశాంత్, అఖిల్, క్రాంతి, రజనీకాంత్, ప్రణయ్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలకు మైక్ బహుకరణ

*గూడూరు, జనవరి 23, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి



చెందిన ప్రైవేటు నేత్ర వైద్యుడు భూపతి శ్రీనివాస్ సౌండ్‌బాక్స్‌తో పాటు వైర్‌లెస్ మౌత్‌పీస్‌ను తనవంతు విరాళంగా అందజేసారు. ఈమేరకు శుక్రవారం ఆ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సదరు వస్తువులను హెచ్‌ఎం మల్లయ్యకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పూనెం యాకయ్యతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతా పూర్వకంగా శాలువాతో సన్మానించారు.

## సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

*గూడూరు, జనవరి 23, ప్రభాతవార్త*

కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి, గూడూరు మేజర్ పంచాయతి సర్పంచ్ వాంకుడోతు సునిత భర్త వాంకుడోతు కొమ్మాలునాయక్ తండ్రి భీమ్లానాయక్



ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులను జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ స్థానిక బిజెపి నాయకులతో కలిసి పరామర్శించారు. బీమ్లానాయక్ చిత్రపటం వద్ద పూలు చల్లి శ్రద్ధాంజలి ఘటించారు. అదేవిధంగా డిసిహెచ్‌ఓ చింత రమేష్, గూడూరు సిహెచ్‌సి సూపరిండెంట్ వీరన్నతో పాటు పిహెచ్‌సి వైద్యాధికారిణి యమున, పలువురు వైద్యులు కూడా సునితాకొమ్మాలునాయక్ కుటుంబాన్ని పరామ ర్శించారు. శుక్రవారం నిర్వహించిన దశదినకర్మలో కూడా పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బంధుమిత్రులు, ప్రభుత్వ ఉద్యోగులు కొమ్మాలునాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

## జూనియర్ కళాశాలలో మెగా పిటిఎం

*గూడూరు, జనవరి 23, ప్రభాతవార్త*

గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మెగా



పేరెంట్స్-టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పరుశురాములు మాట్లాడుతూ వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణతా శాతాన్ని పెంచేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఇంటి వద్ద ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో సూచించారు. కళాశాలలో నిర్వహిస్తున్న సైన్స్‌ల్యాబ్‌ను, డిజిటల్ క్లాసురూములను విద్యార్థుల తల్లిదండ్రులకు చూపించారు. ఈ సమావేశంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో నేతాజీ జయంతి

*కేసముద్రం, జనవరి 23, ప్రభాతవా*

మ్డండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శుక్రవారం నేతాజీ



సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్రం కోసం చేసిన అపూర్వ త్యాగాలను గుర్తు చేశారు. ఆయన చూపిన ధైర్యసాహసాలు, దేశభక్తి, నాయకత్వ గుణాలు నేటి యువతకు ఆదర్శంగా నిలవాలని అన్నారు.వసంత పంచమి సందర్భంగా పాఠశాలలో సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హెలీపాడ్ కోసం స్థల పరిశీలన

*కేసముద్రం, జనవరి 23, ప్రభాతవా*

క్తసముద్రంలో ఈనెల 24న ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, ధనసరి సీతక్క, వాకిటి శ్రీహరి



పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనల కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో కేసముద్రం పట్టణంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్ హెలిప్యాడ్ స్థలం, సమావేశ వేదిక, వీఐపీ రూట్ మ్యాప్, పార్కింగ్ ప్రదేశాలు, ప్రజల రాకపోకల నియంత్రణ ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బందితో భద్రతా ఏర్పాట్లపై వీఐపీల రాకపోకలు, ప్రజల భద్రత దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అతని వెంట డిఎస్పి తిరుపతి సీఐ సత్యనారాయణ ఎస్సై లు క్రాంతి కిరణ్. కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మొదట జాతీయ జెండాను ఎగరవేసిన వ్యక్తి నేతాజీ

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 23 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ డీన్ స్టూడెంట్ అఫైర్స్, రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జన్మదినాన్ని పురస్కరించుకొని పరాక్రమ దివస్‌ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఈ సందర్భంగా ఉపన్యాస పోటీలు రాజనీతి శాస్త్ర విభాగంలో నిర్వహించారు. నేతాజీ చిత్రపటానికి పూల మాల వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కేయూ రిజిస్ట్రార్ ప్రో. వి. రామచంద్రం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రో.మామిడాల ఇస్తారి, డా.సంకినేని వెంకటయ్య, డా నిరంజన్, డా రాధిక, డా.నాగరాజు, డా.సత్యనారాయణ, డా కృష్ణయ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.







## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

*గూడూరు, జనవరి 23, ప్రభాతవార్త*

మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన బోడ స్వాతికి సిఎం



సహాయనిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కును శుక్రవారం గ్రామ సర్పంచ్ భూక్య మంగీలాల్, ఉపసర్పంచ్ తౌటిరెడ్డి నరేందర్‌రెడ్డిలు సదరు లబ్దిదారులకు అందజేసారు. స్వాతి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని సహాయనిధికి ధరఖాస్తు చేసుకోగా రూ.82 వేలు మంజూ రైనట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మాసాడి మల్లేష్, వార్డ్ మెంబర్ మహేందర్, జలంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో నేతాజి జయంతి

*గూడూరు, జనవరి 23, ప్రభాతవార్త*

నేతాజీ సుభాస్ చంద్రబోస్ 129వ జయంతిని బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత స్వాతంత్ర్య సాధనలో నేతాజి వీరోచిత పోరాటం కొనసాగించారని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిలర్ మేర్గ మల్లయ్య, దేసు సురేష్, మచ్చిక మొగిలి, రమేష్, అనిల్, మునేష్ పాల్గొన్నారు.

## రహదారి వెంట పిచ్చిమొక్కల తొలగింపు

*గంగారం, జనవరి23, ప్రభాతవార్త*

గంగారం మండలం మర్రిగూడెం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ మేడ స్వరూప ఉపసర్పంచ్ సువర్ణపాక దీపక్ ఆధ్వర్యంలో మర్రిగూడెం నుండి పెద్దాఎల్లాపురం వరకు ప్రధాన రోడ్డుకు ఇరువైపుల ఉన్నా పిచ్చిమొక్కలను డోజర్ సహాయంతో తొలిగించారు. దుబ్బగూడెం నుండి నిత్యం మండల



కేంద్రంనికి వెళ్లే వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్న క్రమంలో ఈ నెల జరిగే మేడారం మహాజతారకు వచ్చే భక్తులు పూనుగొండ్లలోని పగిడిద్దరాజు గుడికి అధిక సంఖ్యలో వెళుతున్నందువల్ల డోజర్ సహాయం తో రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు తొలగించే చర్యలు చేపట్టారు. సర్పంచ్, ఉపసర్పంచ్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రంలో , మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, మాజీ సర్పంచ్ మద్దెల సాంబయ్య, సువర్ణపాక లక్ష్మీ మ్రనర్సు, సురేందర్ పాల్గొన్నారు

## ఆర్ట్స్ కళాశాలలో జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమం

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 23 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహ్మాన్, ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ చందర్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో ఓటరు అవగాహన ప్రతిజ్ఞ చేయించారు.

# ప్రీమెట్రిక్ స్కాలర్షిప్‌కు 100 శాతం పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ కలెక్టరేట్ ప్రభాతవార్త జనవరి 23**

వరంగల్ జిల్లాలో స్కాలర్షిప్ నమోదు ప్రక్రియను వంద శాతం పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రీమెట్రిక్ స్కాలర్షిప్ రిజిస్ట్రేషన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి (డీఎస్సీడీవో), జిల్లా విద్యాధికారి రంగయ్య నాయుడు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వరంగల్ జిల్లాకు ప్రీమెట్రిక్ స్కాలర్షిప్ కింద 2,421 మంది విద్యార్థుల లక్ష్యం నిర్దేశించబడగా, ఇప్పటివరకు కేవలం 40 శాతం మాత్రమే నమోదు పూర్తయ్యిందని తెలిపారు.



మిగిలిన అర్హులైన విద్యార్థులందరినీ గుర్తించి, 100 శాతం నమోదు సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎస్సీ విద్యార్థుల వివరాలను సేకరించి మండల విద్యాధికారులకు నివేదికలు అందించాలని ఆదేశించారు. ఆ వివరాల ఆధారంగా విద్యార్థులు కుల ధృవీకరణ పత్రం, ఆధార్‌తో అనుసంధానమైన బ్యాంక్ ఖాతా సిద్ధం చేసుకుని, మీ సేవ కేంద్రాల ద్వారా ప్రీమెట్రిక్ స్కాలర్షిప్‌కు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 9వ మరియు 10వ తరగతులు చదువుతున్న ఎస్సీ విద్యార్థులందరూ ఈ పథకానికి అర్హులని, ఒక్కో విద్యార్థికి సంవత్సరానికి రూ.3,500 స్కాలర్షిప్ అందజేస్తామని కలెక్టర్ వివరించారు. ఈ పథకానికి అవసరమైన పత్రాలుగా ఆధార్ కార్డు, ఆధార్ సీడెడ్ బ్యాంక్ ఖాతా, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, బోనఫైడ్ సర్టిఫికెట్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో ఉండాలని తెలిపారు. వరంగల్ జిల్లాలోని అర్హులైన ప్రతి ఎస్సీ విద్యార్థి ఈ పథకం ద్వారా లబ్ధి పొందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు మండల విద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత మేడారం అందరి లక్ష్యం

## జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్
## సేవ్ మేడారం నినాదంతో పర్యావరణహిత వస్తువులకే ప్రాముఖ్యత ఇద్దాం
## కొర్స.నరసింహమూర్తి ఆదివాసి నవనిర్మాణసేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**

దక్షిణాది కుంభమేళాగా పేరుగాంచిన మేడారం మహా జన జాతర జనవరి 28 నుండి 31 వరకు జరగనున్న సంగతి తెలిసిందే. అరణ్యమే ఆలయంగా.. ప్రకృతే దేవతలు అనే భావనకు ప్రతీకగా నిలిచే మేడారం మహా జాతరలో ఈసారి ప్లాస్టిక్ నివారణపై జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్ ప్రత్యేక దృష్టి సారించారు. వనదేవతల సన్నిధిలో ప్రకృతిని కలుషితం చేయరాదన్న సంకల్పంతో 'ప్లాస్టిక్ రహిత మేడారం' లక్ష్యంగా పోలీస్ అధికారులు స్వచ్ఛందగా తమ శాఖా సమన్వయంతో చర్యలు చేపట్టారు.

**ప్లాస్టిక్ రహిత మేడారామే లక్ష్యం.**

ప్లాస్టిక్ కవర్లతో కూడిన బఫ్ ప్లేట్లు, గ్లాసులు, బాటిళ్ల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. వాటి స్థానంలో ప్రకృతి వరప్రసాదితమైన ఆకులతో తయారుచేసిన విస్తారాకుల వినియోగంపై



అవగాహన కల్పిస్తున్నారు. ఈ క్రమంలో మేడారంలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో "శ్రీ వినాయక గ్రామైఖ్య సంఘం" ములుగు మండలం, జగ్గన్న పేట మహిళల ఆధ్వర్యంలో ఆకులతో తయారుచేసిన విస్తారాకులను పరిశీలించారు. అందరి సహకారంతోనే ప్లాస్టిక్ రహిత మేడారం లక్ష్యం సాధ్యమని ఎస్పీ అన్నారు.

**సేవ్ మేడారం" నినాదంతో పర్యావరణహిత వస్తువులకే ప్రాముఖ్యత ఇద్దాం.**

**కొర్స.నరసింహమూర్తి ఆదివాసి నవనిర్మాణసేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు.**

251 కోట్లతో ఆదివాసీల ఇలవేల్పు మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి మేడారంను ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా మలిచారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన మేడారం నేడు మూలవాసుల చరిత్రకు నిలువుటద్దం పడుతూ మహోన్నతంగా రూపుదిద్దుతుంది. మరికొన్ని వందలు ఏళ్లు రాబోవు తరాలకు మేడారం సజీవంగా కనపడాలంటే మేడారంలో ప్లాస్టిక్ రహిత వస్తువుల కట్టడికి కొంత కఠినంగానే వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ఈ కారణం చేత "సేవ్ మేడారం" అనే నినాదంతో మేడారంలో పర్యావరణ పరిరక్షణకు అందరూ కట్టుబడి ఉండాలని కోరుతున్నాం. ఈ క్రమంలో ప్లాస్టిక్ రహిత వస్తువుల మేడారంలో వినియోగించవద్దని కోరుతూ.. పర్యావరణ హితమైన ఆకులతో తయారుచేసిన విస్తారాకులు, అల్పాహార విందు చేయటానికి అనుకూలంగా ఉన్న చిన్న విస్తరాకుల వినియోగంపై జిల్లా అధికారులతో చర్చించడం జరుగుతుంది. దీనివలన మేడారంలో కొంత మేరకిప్లాస్టిక్ వ్యర్థాల నివారణ కట్టడి జరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణ కూడా జరుగుతుంది. జిల్లా అధికార యంత్రాంగం కూడా పర్యావరణహిత విస్తారాకుల వినియోగానికి పెద్దపీట వేయడం "సేవ్ మేడారం" నినాదానికి మరింత బలం చేకూర్చింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ , ఆదివాసి నవనిర్మాణం సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కొర్స నరసింహమూర్తి ,వార్త జిల్లా బ్యూరో గంగాధర్ రెడ్డి, జిల్లా క్రైమ్ బ్యూరో వాసం నాగరాజు, జిల్లా సమాఖ్య మేనేజర్ కిషన్ రావు పాల్గొన్నారు.



# ఘనంగా నారా లోకేశ్ జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి23, ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను శుక్రవారం మహబూబాబాద్ జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా కన్వీనర్ రామచందర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం రామాయలంలో



లోకేష్ పేరుమీద పూజలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రేడ్ పంపిణీ చేశారు. నారా లోకేశ్ రాబోయే రోజుల్లో మరిన్ని పదవులు అదిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుతారపు వెంకటనారాయణ, పిట్టల రాము, రంజిత్, ప్రేమ్‌చంద్ వ్యాస్, వెంకటేశ్వర్లు, వంకాయలపాటి రామారావు, శ్రీను, వెంకన్న, రామాచారి, శ్రీనివాస్, రాజేష్ చారి, బాలునాయక్, షబ్బీర్, రంగారెడ్డి, లెనిన్, భద్రు, చారి పాల్గొన్నారు.



# గెజిటెడ్ అధికారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**మహబూబాబాద్ టౌన్, జనవరి23, ప్రభాతవార్త:**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం క్యాలెండర్‌ను జిల్లాశాఖ అధ్యక్షులు మహ్మద్ రఫీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆవిష్కరించారు. అనంతరం సంఘం బలోపేతం, ఉద్యోగుల సంక్షేమం, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 31న రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా శాఖకు జూలై-2023 నుండి ఫిఆర్‌సి ఫిట్‌మెంట్ 50శాతం వెంటనే ప్రకటించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. జిల్లా కేంద్రాల్లో హెచ్‌ఆర్‌ఏ పెంచాలని జిల్లా అసోసియేషన్‌కు శాశ్వత స్థలాన్ని కేటాయించాలని, జిల్లాలోని అధికారులు వినియోగిస్తున్న అద్దె భవనాలకు బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు శక్తివంచన లేకుండా పనిచేసి జిల్లాను అగ్రస్థానంలో నిలుపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొప్పు ప్రసాద్, శ్రీనివాస్, రాజశేఖర్, రాజేంద్రప్రసాద్, శ్రీమన్నారాయణ, సత్యనారాయణ, హరిప్రసాద్, వీరన్న, కిరణ్‌కుమార్, నరేష్, సోమ్లు, వెంకట్‌రెడ్డి, ప్రియదర్శిని, తిరుపతిరెడ్డి, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటర్ ఓటు హక్కు వినియోగించుకోవాలి

## కలెక్టర్ స్నేహ శబరిష్

**ప్రభాతవార్త సుబేదారి:**

ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటర్ గా తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పిలుపునిచ్చారు. ఈ నెల 25న 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, సిబ్బందితో కలెక్టర్ స్నేహ శబరిష్, ఓటర్లతో దేశ పౌరులుగా మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతాం. కులం, మతం, జాతి, వర్గం, భాషాపరమైన ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తాం' అని ప్రతిజ్ఞ చేయించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు, ఆయా ఎన్నికల్లో అత్యధిక ఓటర్లు ఓటును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు జాతీయ ఎన్నికల సంఘం 2011 నుంచి ప్రతి ఏటా జనవరి 25ను జాతీయ ఓటర్ల నిర్వహిస్తోందన్నారు. దినోత్సవాన్ని ప్రజాస్వామ్య దేశంలో అందరికీ ఆమోదయోగ్యమైన, ఎక్కువ మంది ఆదరణను పొందిన పాలకులను మన ప్రజాప్రతినిధులుగా ఎన్నుకునేందుకు ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత గురించి గతంలో ప్రజలకు చాలా తక్కువగా అవగాహన ఉండేదని, ప్రస్తుతం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నందున ప్రతి పౌరుడు ఓటు విశిష్టతను తెలుసుకొనేందుకు అవకాశం కలిగిందన్నారు. ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ రవి, డిఆర్డీఓ మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

కాజీపేట్ జనవరి 23(ప్రభాతవార్త)



కాజీపేటలోని ఎలక్ట్రిక్ లోకో షెడ్ లో పనిచేస్తున్న రైల్వే కార్మికులకు కాజీపేట ట్రాఫిక్,సిఐ.వెంకన్న, కాజీపేట లా అండ్ఆర్డర్,సిఐ.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ సేఫ్టీ ప్రికాషన్స్ సిగ్నల్ క్రాసింగ్ డ్రైవింగ్ లైసెన్స్ ఆర్.సి బుక్ గురించి వివరించారు.ఈ సందర్భంగా టు వీలర్,ఫోర్ వీలర్ డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యపానం తాగరాదని టూవీలర్ నడిపేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని ప్రమాదాలకు గురి కావద్దని కుటుంబంలో పెద్దవాడు సంపాదించే పెద్దలు మంచిగుంటేనే ఆ కుటుంబం సుఖ సంతోషాలతో ఉంటుందని పిల్లలకు వాహనం ఇచ్చినప్పుడు లైసెన్స్ తో పాటు హెల్మెట్ ధరించి ఉంటేనే



వాహనం ఇవ్వాలని తల్లిదండ్రులు తమ పిల్లలను అనుక్షణం గమనిస్తూ ఉండాలని చెడు మార్గంలో పోనీయకుండా చూసుకోవాలని చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలని సెల్ ఫోన్ లో మాట్లాడుకుంటూ డ్రైవింగ్ చేయరాదని రోడ్డు భద్రతా స్టాప్ సిగ్నల్స్, రెడ్ లైట్లు మొదలైన అన్ని ట్రాఫిక్ సిగ్నల్‌లను పాటించాలి సీట్ బెల్టులు,హెల్మెట్‌లు ధరించడం, వేగ పరిమితి, సురక్షి తమైన దూరాన్ని కలిగి ఉండాలి. మద్యం సేవించి వాహనం నడపకూడదు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపకూడదు.సిఐ రైల్వే కార్మికులకు ఉద్దేశించి మాట్లాడారు. ఈ యొక్క కార్యక్రమంలో 63 డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజాలి, లాన్ ఆర్డర్ సిఐ.సుధాకర్ రెడ్డి, ట్రాఫిక్,సిఐ వెంకన్న, కాజీపేట ఎస్సై,నవీన్ కుమార్, ఈ.ఎల్.ఎస్ అధికారులు కార్మిక నాయకులు కార్మికులు పాల్గొన్నారు

## అజాగ్రత్త మీ ప్రాణాలను బలిగొంటుంది

### మడికొండ ఇన్స్పెక్టర్,పుల్యాల.కిషన్

కాజీపేట్ జనవరి 23(ప్రభాతవార్త)

కాజీపేట్ మండల్ మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో అయోధ్యపురంలో,పారిశ్రామిక,రవాణా రంగం, కర్మాగారాలు,రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనిచేస్తున్న కార్మికులకు మడికొండ ఇన్స్పెక్టర్,పుల్యాల.కిషన్ ఆధ్వర్యంలో మాట్లాడుతూ సజీవంగా తిరిగి రండి,మోటారు వాహనాల కోసం నిర్దేశించి రోడ్డు భద్రతా నియమాలు నిబంధనలను ఎల్లప్పుడూ పాటించాలి సిగ్నల్స్ దాటే ముందు ట్రాఫిక్ సంకేతాల కోసం చూడండి. సూచించిన వేగ పరిమితుల్లోనే డ్రైవ్ చేయండి. మార్కెట్లు నివాస ప్రాంతాలు వంటి రద్దీగా ఉండే ప్రదేశాల తక్కువ వేగంతో డ్రైవ్ చేయాలి,మీరు రోడ్డు దాటబోతున్నప్పుడు డ్రైవర్ మిమ్మల్ని చూశాడని ఎప్పుడూ అనుకోకండి, మిమ్మల్ని మీరు రక్షి ంచుకోవడం మీ బాధ్యత. డ్రైవర్లు మిమ్మల్ని చూడలేని చోట రోడ్డు దాటకుండా ఉండండి రోడ్డు దాటే ముందు ట్రాఫిక్ ప్రవాహంలో తగిన అంతరం కోసం వేచి ఉండండి. డివైడర్ రెయిలింగ్‌ల మీదుగా ఎప్పుడూ దూకండి, రోడ్డు భద్రతా స్టాప్ సిగ్నల్స్, రెడ్ లైట్లు మొదలైన అన్ని ట్రాఫిక్ సిగ్నల్‌లను పాటించాలి,సీట్,బెల్టులు,హెల్మెట్‌లు ధరించడం, వేగ పరిమితి, సురక్షి తమైన దూరాన్ని కలిగి ఉండాలి. మద్యం సేవించి వాహనం నడపకూడదు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపకూడదు. అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ,పి.రాజ్ కుమార్,ఎస్సై,జే.రాజబాబు, కానిస్టేబుల్స్, కార్మికుల తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి వారికి ఆభరణాలు బహుకరణ

ఆత్మకూర్ ప్రభాతవార్త జనవరి 23



ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామానికి చెందిన అతి ప్రాచీన దేవాలయాల్లో ఒకటైన శ్రీ చెన్నకేశవ స్వామి వారికి ఆభరణాలు సమర్పించారు. గ్రామ వాస్తవ్యులు క్రీ " శే " శ్రీ పెరుమాండ్ల కనుకయ్య, వీరమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు. పెద్దలు మా గ్రామ శ్రేయోభిలాషులు పెరుమాండ్ల మదన్ మోహన్, ప్రభావతి దంపతులు, వారి కుమారుడు పెరుమాండ్ల కిషోర్ లు స్వామి వారికీ కిరీటం, స్వామి వారి వక్ష స్థలము, పాదములు, వెండి తో ఎంతో పవిత్రముగా భక్తి తో చేపించి, ఆలయ కమిటీకీ,గ్రామ సర్పంచ్ కి, గ్రామ ప్రజలకు అంకితము చేయడము జరినది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తడక నీరజ శ్రీను, శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ తాటిపర్తి మోహన్ రావు , అలాగే నీరుకుళ్ళ గ్రామ మాజీ ఎంపిటిసి మానగాని శంకర్, ఆలయ కమిటీ వైస్ ఛైర్మెన్, అర్షం రాజేందర్, ఆలయ కమిటీ మెంబెర్స్, అంకతి రాజ్ కుమార్, అర్షం అహల్య, లొల్లటి రాజు,శ్రీ చెన్నకేశవ స్వామి లైట్ వెయిట్ బ్రిక్స్ కంపెనీ యజమాని సంపెల్లి నర్సింగ రావు , కొండపర్తి శ్యామ్ ప్రసాద్,తడుక రవీందర్, ఉడుత మురళి, ఒడెల భీముడు, మనగాని నాగరాజు,అర్చకులు వద్దెవరం నవ్య గోపి పాల్గొన్నారు. శ్రీ చెన్న కేశవ స్వామి వారికీ ఆభరణాలు చేపించి దేవునికి అంకితం చేసిన పెరుమాండ్ల మదన్ మోహన్ కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపినారు.

## సిసి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే,కేఆర్.నాగరాజు



కాజీపేట్ జనవరి 23(ప్రభాతవార్త)

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 64, 46వ డివిజన్ల పరిధిలో మడికొండ గ్రామం నందు సుమారు 3 కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్డు డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి,కేఆర్, నాగరాజు.మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు స్థానిక కార్పొరేటర్ ఆవాల.రాధిక రెడ్డి, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్వేతార్కలో ఘనంగా జరిగిన శ్రీ పంచమి వేడుకలు

కాజీపేట్ జనవరి 23(ప్రభాతవార్త)



హరిద్రోదకు అభిషేకంలో మెరిసిన జ్ఞానముద్రా సరస్వతి అమ్మవారు హనుమకొండ జిల్లా కాజీపేట స్వయంభూ శ్రీ శ్వేతార్క మూల గణపతి క్షేత్రంలో కొలువుదీరి ఉన్న శ్రీ జ్ఞానముద్ర సరస్వతి అమ్మవారి సన్నిధిలో వసంత శ్రీ పంచమి శ్రీ సరస్వతి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి.. ఇందులో భాగంగా అమ్మవారికి పంచామృత, హరిద్రోదక అభిషేకము అనంతరం అర్చన హారతి తీర్థ ప్రసాద వితరణ చేసి ఉదయం 9 గంటల నుండి ఒంటిగంట వరకు అమ్మవారి సన్నిధిలో విద్యా సరస్వతి పూజలు ఘనంగా జరిగాయి.నిత్యా సహస్ర మోదక గణపతి , సరస్వతి, మేధా దక్షి ణామూర్తి, వాగ్దేవి, విద్యా గణపతి మూల మంత్రములతో విశేష హవనము జరిగింది అనంతరం దేవాలయ అన్నపూర్ణ భవనంలో భక్తులకు మహా అన్నదానము జరిగాయి.

## మానవత్వం చాటుకున్న దామెర ఎస్సై కొంక అశోక్

### గుండెపోటు వచ్చిన వ్యక్తికి ఎస్సై సి పి ఆర్ చేసినా దక్కని ప్రాణం

దామెర జనవరి 23,ప్రభాత వార్త.



దామెర పోలీస్ స్టేషన్ సమీపం లో తేదీ: 23012026 శుక్రవారం రోజున దామెర కు చెందిన భాషబోయిన రాజాలు (58) పోలీస్ స్టేషన్ సమీపంలోని వాటర్ ట్యాంకు వద్ద కూర్చుని ఉన్నాడు.పక్కనే ఉన్న వారి తో మాట్లాడుకుంటూ అకస్మాత్తుగా కింద పడిపోయాడు. వెంటనే స్థానికులు అక్కడే విధుల్లో ఉన్న ఎస్సై కొంక అశోక్ కి సమాచారం అందించగా ఎస్సై చేరుకొని వెంటనే సిపీఆర్ చేశాడు. ప్రాణాన్ని నిలిపేందుకు తన శాయశక్తుల ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది.వెంటనే 108 సిబ్బంది చేరుకొని అతన్ని పరిక్షి ంచి అప్పటికే మృతి చెందినట్లుగా ధ్రువీకరించారు.దీంతో ఎస్సై అశోక్ మృతదేహాన్ని తన స్వహస్తాలతో ట్రాక్టర్ లో వేసి అతని ఇంటికి చేర్చారు.ఈ సందర్భంగా స్థానికులు మానవత్వం చాటుకున్న ఎస్సై అశోక్ ని అభినందించారు.

## కాజీపేట తహసిల్దార్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం

కాజీపేట్ జనవరి 23(ప్రభాతవార్త)



కాజీపేట మండల తహసిల్దార్ సిహెచ్.రాజు ని అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే ఇచ్చి శాలువాతో సన్మానం చేశారు అనంతరం చైర్మన్ బొడ్డు క్రీ దేవయ్య కన్వీనర్ లు మేకల మల్లికార్జున్, రామగిరి శ్రీనివాస్ గాజుల విజయ్ లు మాట్లాడుతూ మాదిగ సోదరులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు,వీరికి కుల, ఆదాయ, నివాసం, రేషన్ కార్డుల విషయంలో పారదర్శకంగా పర్యవేక్షణ చేసి అందరికీ అందుబాటులో ఉండే విధంగా సర్టిఫికెట్లు అందించాలని కోరారు.మా మాదిగ కమ్యూనిటీ హాల్ కోసం స్థల సేకరణకు సహకరించాలని వినతి పత్రం అందజేశారు. తాసిల్దారు స్పందిస్తూ నా పరిధిలో ఉన్న వాటిని తప్పకుండా చేస్తాను కమ్యూనిటీ హాలు విషయంలో స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి తప్పకుండా చేస్తానని మీరు కూడా ఎమ్మెల్యేతో సంప్రదించి కమ్యూనిటీ హాల్ కోసం దరఖాస్తు చేయగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాదారులు పసునూరి. మనోహర్ చైర్మన్ బొడ్డు దేవయ్య కన్వీనర్ మేకల మల్లికార్జున్ కో కన్వీనర్ రేణిగుంట్ల ఉమా మహేష్ రామదరి శ్రీనివాస్ గాజుల విజయ్ కాదాసి లక్ష్మణ్ నదునూరి రాజేశ్వరరావు వనపాకల అనిల్ తదితరులు ఎమ్మార్వో ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గంజాయి స్వాధీనం ఇద్దరు నిందితులు అరెస్టు

కాజీపేట్ జనవరి 23(ప్రభాతవార్త)

విష్ణుపురి కాజీపేట్ ఏరియాలో ఉదయము 11 గంటల ప్రాంతంలో ఎస్ఐ.శివ పెట్రోలింగ్‌చేయుచుండగా ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా ఉన్నా వారిని విచారించగా వారి వద్ద గాంజా ప్యాకెట్లు లభించాయి. నిందితులు గోరంటల. రోహన్, 21సం,విష్ణుపురిరాచర్ల.రాజు 23 సం"ప్రశాంత్ నగర్ ఇద్దరి వద్ద నుండి 115 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు.వారిపై విచారణ జరిపి ఎస్సై,నవీన్, కేసు నమోదు చేశారు.ఇట్టి చర్యలు పాల్పడిన వారిపై చట్టరీత్యా తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.